ప్రజాశక్తి
తూర్పుగోదావరి
బుధవారం
జనవరి - 3
2018
పేజీలు 12


పిఠాపురంలో ఇరుపక్షాలను అదుపుచేస్తున్న కానిస్టేబుల్

అబ్కారీలో అడ్డుగోలుతనం


సామగ్రిని పిఠాపురంలో ఉన్న పాత ఇసుప దుకాణం వద్ద విక్రయానికి తరలిస్తున్న సిబ్బంది

ఆబ్కారీ శాఖలో అడ్డుగోలుతనం పెరిగిపోయింది. అది పేరుకు మద్యనియంత్రణశాఖే గానీ ఆచరణలో అదుపులేని అక్రమాలకు నిలయంగా మారుతున్నట్లు విమర్శలు విన్పిస్తున్నాయి. సిండికేట్లు, ఇతర రూపాల్లో మామూళ్లు దండుకొంటున్నారన్న ప్రచారానికితోడుగా బాహాటంగా అక్రమాలకు తెరలేపుతున్నారు. నాటుసారా తయారీ కేంద్రాలపై సాగించే దాడులను తమ జేబులను నింపుకొనే కార్యక్రమంగా తయారు చేస్తున్నారు. దాడుల్లో దొరికిన వస్తువులను నిబంధనలకు పాతరేసి నడిబజారులో అమ్ముకుంటూ 'ప్రజాశక్తి' కెమేరాకు చిక్కారు.

యథేచ్ఛగా అవినీతి

సీజ్ చేసిన సామగ్రి నడిబజారులో అమ్మకాలు

'ప్రజాశక్తి' కెమెరాకు చిక్కిన వైనం

ప్రజాశక్తి - పిఠాపురం

ఎక్సైజ్‌శాఖాధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పలు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారన్న విమర్శలు వీరిపై ఆది నుంచీ వినిపిస్తూనే ఉన్నాయి. మామూళ్ల మత్తులో జోగుతుండటమే కాకుండా ఇతర మార్గాల్లో సైతం అక్రమాలకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారన్న విమర్శలు బహిరంగంగానే విన్పిస్తున్నాయి. పలు సంఘటనల నేపథ్యంలో వీరిపై అవినీతి ఆరోపణలు బహిరంగంగా విన్పించడం గమనార్హం. తాజాగా గొల్లప్రోలు మండలం కొడవలిలో నాటుసారా కేంద్రంపై దాడి చేసిన పిఠాపురం ఎక్సైజ్‌శాఖాధికారులు అక్కడ దొరికిన సుమారు 500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అక్కడ స్వాధీనం చేసుకున్న బెల్లం ఊటను నిల్వ ఉంచే పెద్ద పెద్ద డ్రమ్ములు, అల్యూమినియం పాత్ర, సారా తయారీ వైర్లను సదరు సిబ్బంది బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని సొమ్ము చేసుకోవడం అందరినీ విస్మయానికి గురి చేసింది. పిఠాపురంలో స్థానిక సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న ఓ పాత ఇనుప సామగ్రి దుకాణంలో వాటిని అమ్మి సిబ్బంది సొమ్ములను తమ సొంత జేబులోనికి వేసుకున్నారు. ఇలా ఎక్సైజ్ సిబ్బంది పలు సందర్భాల్లో సామగ్రిని బహిరంగంగా అమ్మకాలు జరుపుతూ అవినీతికి పాల్పడుతున్నా సంబంధితశాఖ ఉన్నతాధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం శోచనీయం. ఆ శాఖ సిబ్బంది వేల రూపాయల విలువ చేసే సామగ్రిని అమ్మకాలు జరుపుతుండటంతో ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని అంతా కోరుతున్నారు.

సామగ్రిని ధ్వంసం చేయాలి

డి.రామసురేష్, ఎక్సైజ్ సిఐ, పిఠాపురం

అక్రమ సారా తయారీ కేంద్రాల వద్ద స్వాధీనం చేసుకున్న సామగ్రిని అక్కడికక్కడే ధ్వంసం చేయాలి. సిబ్బంది సదరు సామగ్రిని అమ్మకాలు జరపారనడం అవాస్తవం.

సమస్యలు పరిష్కరించని

జన్మభూమి సభలెందుకు?

గ్రామసభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీసిన ప్రజలు

పిఠాపురంలో బాహాబాహి

పింఛను మంజూరు కాక స్పృహతప్పిన వృద్ధుడు

ప్రచారార్భాటానికి నాలుగు విడతలుగా నిర్వహించిన జన్మభూమి గ్రామసభలతో విసిగిపోయిన ప్రజలు ఐదో విడత నిర్వహించిన జన్మభూమి సభల్లో అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారు. పింఛన్లు, ఇళ్లస్థలాలు, స్థానిక సమస్యలపై దఫదఫాలుగా దరఖాస్తు చేసుకున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో మంగళవారం నుంచి జిల్లావ్యాప్తంగా ప్రారంభమైన ఐదో విడత గ్రామసభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిఠాపురంలోని 20వ వార్డు వెలంపేటలో జరిగిన కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు అధికార పార్టీ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎన్ వర్మ సభకు హాజరై ప్రసంగించి వెళ్లిపోయిన అనంతరం అక్కడ తీవ్రస్థాయిలో గందరగోళం చోటు చేసుకుంది. అధికారుల సమక్షంలోనే రెండు గ్రూపులు బాహాబాహీకి దిగాయి. తోపులాట జరగడంతో పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపుచేయాల్సి వచ్చింది.

అలాగే చింతూరు మండలంలోని చిడుమూరు, చదలవాడ పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి సభల్లో ప్రజలు అధికారులను నిలదీశారు. చిడుమూరు పంచాయతీలో జరిగిన జన్మభూమిలో అధికారుల గైర్హాజరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌టిఆర్ పక్కా ఇళ్లకు బిల్లులు చేయాలని కోరుతుంటే హౌసింగ్ ఎఇ రూ.10 వేలు లంచం అడుగుతున్నాడని తెలిపారు. లేకుంటే బిల్లులు రావని లబ్దిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ప్రజలు అధికారులకు విన్నవించారు.

ఉప్పలగుప్తం మండలం భీమనపల్లిలో జరిగిన జన్మభూమి గ్రామసభలో పింఛను కోసం వచ్చిన సింగరాయపాలేనికి చెందిన వృద్ధుడు గుత్తుల అప్పారావు స్పృహతప్పి పడిపోయాడు. క్షయవ్యాధితో బాధపడుతున్న అప్పారావు మూడు దఫాలుగా దరఖాస్తు చేసుకున్నా అధికారులు పింఛను ఇవ్వలేదు. దీంతో ఐదో విడత సభకు వచ్చి అస్వస్థతకు గురయ్యాడు. రాజమహేంద్రవరం 3వ వార్డులో నిర్వహించిన జన్మభూమి సభలో ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావును మహిళలు ముట్టడించారు. సభలో సిఎం చంద్రబాబును పొగుడ్తూ చేసిన ఆదిరెడ్డి ప్రసంగాన్ని వైసిపి నాయకులు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు అడ్డుకున్నారు. గతంలో చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.

సాహిత్యంతో సమాజమార్పు

12లో

ప్రజాపోరాటాలకు సిద్ధం కండి

7లో


కాకినాడలో ప్రదర్శన జూడాల ప్రదర్శన

12లో

ఎన్ఎంసి బిల్లుపై ఆగ్రహం

కార్టూ'నిజం'



సంక్షేమ పథకాల అమలే లక్ష్యం : జన్మభూమి సభల్లో వక్తలు



సభలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

రామన్న లేని లోటు తీరనిది

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు రామన్న లేని లోటు తీరనిదని ఆ పార్టీ జిల్లా నాయకుడు చీకట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మంగళవారం అంగర గాంధీ సెంటర్లో ఇఫ్టు నాయకులు, కార్మికులు రామన్న మృతికి నివాళులర్పించారు. ఈసందర్భంగా నిర్వహించిన సంతాప సభలో జిల్లా నాయకుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 50 ఏళ్ల విప్లవకర జీవితంలో రామన్న ఆదివాసీ, గిరిజనుల హక్కుల కోసం అంకిత భావంతో పనిచేశారన్నారు. పోరాటం ద్వారానే పీడిత వర్గాలకు న్యాయం జరుగుతుందన్న కామ్రేడ్ రామన్న ఆశయ సాధనకు నేటి యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జనిపల్లి సత్తిబాబు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటుపల్లి భీమశంకర్, ఇఫ్టు సంఘ నాయకులు సూరిబాబు, పడాల సత్యనారాయణ, పి.గోవిందు, కె.లోవరాజు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు

చొప్పెల్లలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల సర్పంచ్ మెర్ల సత్యవతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన నీటి సంఘం అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి మాట్లాడుతూ ఏ రంగానికైన పోటీతత్వం ఉండాలన్నారు. దాని ద్వారానే ఉత్తమ ప్రతిభ పాఠావాలు బయట పడతాయన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అనుసూరి అంజనేయులు సెక్రటరీ ఎం. శివకుమార్, మాజీ ఎంపిపి ఉపాధ్యాక్షుడు జాంబోలు వెంకటరావు, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా వరలక్ష్మీదేవి

ప్రజాశక్తి - మండపేట



మండలంలోని వేములపల్లిలో ఎస్ఇటి నగర్లో ఎంపిపి మోడల్ స్కూల్లో ప్రదానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఎ.వరలక్ష్మిదేవి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. మహిళా దినోత్సవంగా భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సావిత్రిబాయి పూలే అవార్డుకు వరలక్ష్మి దేవి ఎంపికైన సందర్భంగా యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు జి.శ్రీనివా సరావు, ప్రధాన కార్యదర్శి రాజు, గౌరవ అధ్యక్షులు వీర్రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ మూర్తి ఆమెకు అభినందనలు తెలిపారు. ఈమె బుధవారం విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలుచేయడమే ప్రభుత్వ లక్ష్యమని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. మండపేట నియోజకవర్గ ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. కపిలేశ్వరపురం మండలంలోని నేలటూరు, వల్లూరు గ్రామాల్లో జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎన్.వీర్రెడ్డి, జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేకాధికారి బిఎస్ సునీత, మండల ప్రత్యేకాధికారి ఎన్‌వివి రెడ్డి, ఎంపిపి కాదా వెంకట రాంబాబు, జడ్పిటిసి జిత్తుక సూర్యావతి, ఎంపిటిసి గండి చిట్టిబాబు, వల్లూరి జానకిరత్నం, సర్పంచి గుత్తుల శ్రీనివాస్, ఎంపిడిఓ వి.అబ్రహం లింకన్, తహశీల్దార్ సాయి సత్యనారాయణ, అధికారులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండపేటలోని స్థానిక చిన్నమశీదు వెనుక ఉన్న ఖాళీ స్థలంలోనూ, వేగుళ్ల వీర్రాజు మున్సిపల్ పాఠశాల ఆవరణలోనూ 26, 27, 28, 29 వార్డులకు సంబంధించి 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎంఎల్‌సి చౌదరి, ఎంఎల్ఎ వేగుళ్ల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మున్సిపల్‌ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, మండపేట నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి డిఎస్ సునీత, వైస్ ఛైర్మన్ గడి సత్యవతి, కౌన్సిల్ సభ్యులు బండి గోవిందు, బాపిరాజు, యెరుబండి సత్యవతి, లంకలపల్లి రాంబాబు, మందపల్లి దొరబాబు, కమిషనర్ వివి కన్యాకుమారి, ఉంగరాల రాంబాబు, సిఐ గీతా రామకృష్ణ, ఎస్ఐ రాజు, ఎఇ యేసురాజు పాల్గొన్నారు.



మండపేటలో...



అంబాజీపేటలో...

అనపర్తి మండలంలోని దుప్పలపూడిలో సర్పంచి నల్లమిల్లి సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంపిపి తేతలి ఉమామహేశ్వరి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సీతామహాలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి కాకి నాగేశ్వరరావు, తహశీల్దార్ ఆదినారాయణ, ఎంపిడిఓ పి.మాలతి, ఎంఇఓ విజయకుమారి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



అనపర్తిలో....

ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు, మోదుకూరు సర్పంచ్‌లు గుత్తుల మంగాయమ్మ, బిట్ట వనమయ్యల అధ్యక్షతన మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా రాజమహేంద్రవరం డివిజనల్ కో- ఆపరేటివ్ అధికారి, మండల నోడల్ అధికారి ఎన్.నాగభూషణం మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్పిటిసి సభ్యులు దండెంగి మమత, ఎఎంసి అధ్యక్షుడు నీడల నల్లబాబు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కొత్తూరి వీర్రానాయుడు, తహశీల్దార్ కె.పద్మవతి, ఎంపిడిఒ నాతిబుజ్జి, ఉప సర్పంచ్ రెడ్డి నరసింహమూర్తి పాల్గొన్నారు.

అంబాజీపేట మండలంలోని పసుపల్లి,ముక్కామల గ్రామాల్లో జన్మభూమి సభలను నిర్వహించారు. ఈసందర్భంగా పి.గన్నవరం ఎంఎల్ఎ పులపర్తి నారాయణమూర్తి మాట్లాడారు. ఈకార్యక్రమంలో సర్పంచులు పులిమే రాజారావు, కొప్పిశెట్టి విజయలక్ష్మి, ఎంపిపి డి.వివి.సత్యనారాయణ, జెడ్పిటిసి పెదబాబు, టిడిపి మండల అధ్యక్షుడు గణపతి బాబులు, సొసైటీ అధ్యక్షులు జి.వి.రాఘవులు, ఆత్మ ఛైర్మన్ పబ్బినీడి రాంబాబు, జన్మభూమి స్పెషల్ అధికారి కె.దుర్గా ప్రసాద్, ఎంపిడిఒ టి.ఎస్.విశ్వనాథ్, తహశీల్దార్ శ్రీనివాస్, విద్యాశాఖాధికారి ఎం.సుభాష్‌బాబు, రవణం రాము, పితాని కేశవ పాల్గొన్నారు.

స్వచ్ఛ సేవలో నవాబుపేట సర్పంచ్

ప్రజాశక్తి - ఆలమూరు

టీచర్‌గా సుదీర్ఘ కాలంపాటు విద్యార్థులకు బోధన చేసి ఉద్యోగ విరమణ పొందిన తాను స్వచ్ఛ సేవలో అంకితమౌతానని నవాబుపేట సర్పంచ్‌గా బి.గురుచంద్ర స్వరూప్ అన్నారు. విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన తన సిబ్బందితో గ్రామ వీధుల స్వచ్ఛసేవలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నవాబు పేట, స్వచ్ఛ గ్రామంగా ప్రసిద్ధి చెందింది అన్నారు ఇందుకు సహకరించిన గ్రామ ప్రజలను ప్రజా ప్రతినిధులను, అధికారులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ నామల సత్తిబాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇరుగ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని వీరవల్లిపాలెం గ్రామంలో డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఇరు సామాజికవర్గాలకు చెందిన యువకులు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో ఒక వర్గానికి చెందిన వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను అదుపు లోకి తీసుకోవాలని మంగళవారం వీరవల్లిపాలెంలో రోడ్డుపై ధర్నా నిర్వహించారు. దీంతో స్కూలు విద్యార్థులు, రైతులు, కళాశాల విద్యార్థులు వ్యాపారులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఘటనా స్థలానికి సిఐ దేవకుమార్ చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పడంతో ధర్నా విరమించారు.



ఆందోళనకారులతో చర్చిస్తున్న పోలీసులు

పేద దేవాంగుల కోసం ప్రజావైద్యశాల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గతేడాది నగర దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో వధూవరుల పరిచయ కార్యక్రమం, దేవాంగ సంఘీయుల కులదైవం శ్రీచౌడేశ్వరీ అమ్మ జయంతోత్సవం, పలు సంక్షేమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు, నూతన సంవత్సరం శ్రీఉమారామలింగేశ్వర కళ్యాణ మండపంలో దేవాంగ ప్రజావైద్యశాలను పేద దేవాంగులకు ఉచితంగా సేవలందించే విధంగా శాశ్వతంగా నిర్వహించే విధంగా ఏర్పాటుచేస్తున్నట్లు నగర దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి కళ్యాణ మండపంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నగర దేవాంగ సంక్షేమ సంఘం విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నగర సంఘానికి వివిధ వార్డుల్లో అనుబంధంగా ఉన్న గోరక్షణపేట, జాంపేట తదితర సంఘాల సహకారంతో ఎన్నో సంక్షేమ పథకాలు నిర్వహించినట్లు చెప్పారు. సమావేశానికి నగర అధ్యక్షులు బొమ్మన రాజ్‌కుమార్ అధ్యక్షత వహించి, నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌ను కట్‌చేశారు. దేవాంగ మహిళ సంఘం ఆధ్వర్యంలో బొమ్మన పేదలకు రగ్గుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర దేవాంగ సంక్షేమ సంఘం ముద్రించిన 2018 క్యాలెండర్‌ను బొమ్మన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కెకె.సంజీవరావు, గోరక్షణపేట దేవాంగ సంఘం గౌరవ సలహాదారులు పడాల వీరభద్రరావు, సిపిఐ నగర కార్యదర్శి నల్లా రామారావు, కార్పొరేటర్ ద్వారా పార్వతి సుందరి, గోరక్షణపేట దేవాంగ సంఘ అధ్యక్షులు బళ్ళాశ్రీనివాస్ (మయూరి శ్రీను), జాంపేట సంఘం అధ్యక్షులు అల్లాడ సూర్యప్రకాశరావు, చింతాచలపతి, ఆంధ్ర నమశ్శివాయ, కొండపల్లి పట్టాభిరామారావు (పట్టియ్య), చప్పటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సతీష్‌చంద్రను కలిసిన స్టాలిన్‌బాబు



సతీషచంద్రకు బొకే అందిస్తున్న స్టాలిన్‌బాబు

ప్రజాశక్తి - కాకినాడ

ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్రను జిల్లా ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేలపూడి స్టాలిన్‌బాబు కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఆయన జిల్లాను ప్రత్యేక దృష్టితో చూడాలని, జిల్లా సమస్యల విషయంలో శ్రద్ధ చూపాలని స్టాలిన్‌బాబు కోరారు. కలెక్టర్‌గా జిల్లా అభివృద్ధిలో సతీష్‌చంద్ర పాత్రను స్టాలిన్‌బాబు గుర్తు చేశారు. సతీష్‌చంద్ర మాట్లాడుతూ తూర్పుగోదావరిని సొంత జిల్లాగా భావిస్తానని, అక్కడ పనిచేసిన అనుభూతిని ఎప్పటికి మరువలేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిఐ మాజీ సభ్యులు ఇందుకూరి నరసింహరాజు, రాష్ట్ర దళితమోర్చా నాయకులు మామిడి ప్రకాష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్లవరంలో జన్మభూమి సభ ప్రారంభం


ప్రజాశక్తి - గోకవరం

ప్రజా అవసరాలకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వం పనిచేయడానికి సిద్ధంగా ఉందని జగ్గంపేట శాసనసభ సభ్యులు జ్యోతులనెహ్రూ అన్నారు. మంగళవారం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం సర్పంచ్ మూతి వెంకటలక్ష్మీపద్మనాభుడు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, నూతన ఇళ్ల లబ్ధిదారులకు నిరంతర ప్రక్రియ ద్వారా ఇస్తామన్నారు. ఎవరికైనా ఏ సమస్య వచ్చినా దరఖాస్తు రూపంలో ఇస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది తయారుచేసిన నూట్రిషియన్ రుచి చూశారు. సంక్రాంతి సందర్భంగా గ్రామంలో కొంతమంది లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. ఐకెపి నుంచి వచ్చేవిద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనశాఖాధికారి, జన్మభూమి మా ఊరు ప్రత్యేకాధికారిగా కె.చిట్టిబాబు, జెడ్‌పిటిసి సభ్యులు పాలూరి బోసుబాబు, ఎంపిపి ఈది రత్నాజ్యోతి అశోక్, గ్రామసర్పంచ్ మూతి వెంకటలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు ఇడుదుల అర్జునరావు, శీరంధాసు రాజు, టిడిపి మండలాధ్యక్షులు దొడ్డ విజయ్, తహశీల్దార్ పి.వి.గోపాలకృష్ణ, ఎంపిడిఒ ఎం.వి.రమణారావు, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసరావు, జెఇ ఉమాశంకర్, హౌసింగ్ ఎఇ తాతరావు, ఎంఇఒ జి.గెర్రమ్మ, సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఎఒ పద్మలత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హిమాశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం, ఆనందంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కె.శివకుమార్ అధ్యక్షతన ఆరోగ్యం ఆనందంలో భాగంగా విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి ఒ.వి.ఇందిర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ఆరోగ్యంగా ఉంటూ మంచి అలవాట్ల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్‌వాష్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి.పవన్, కళాశాల ఉపాధ్యాయులు నూకరాజు, శ్రీనివాస్, జి.శ్రీనివాస్, రాణి, సుజాత, భాసర్‌రెడ్డి, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పిహెచ్‌సి వైద్యాధికారి ఇందిర తదితరులు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశకి - గోకవరం

మండలకేంద్రమైన గోకవరం గ్రామంలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏజెన్సీ ప్రాంతమైన ఊట్ల గ్రామానికి చెందిన బీలం సూర్యప్రకాశరావు(28) మూడేళ్ల క్రితం దివ్యకుమారిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె ఉంది. ఐదేళ్ల క్రితం కుటుంబసమేతంగా గోకవరం వచ్చి నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో గతేడాది డిసెంబర్ 27వ తేదీన దివ్యకుమారి అత్తమామలతో కలిసి హైదరాబాద్ వెళ్లింది. తిరిగి ఈ నెల 1వ తేదీన ఇంటికి వచ్చేసరికి తన భర్త మృతి చెంది ఉన్నాడు. దివ్యకుమారి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పి.వి.సురేష్ తెలిపారు.

ఇద్దరు మహిళలను కాపాడిన మహిళా బ్లూకోర్ట్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

స్థానిక పుష్కరఘాట్‌లోని మంగళవారం ఇద్దరు మహిళలు గోదావరిలోకి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడుతుండగా గమనించిన త్రీటౌన్ బ్లూకోర్ట్ మహిళా కానిస్టేబుల్ ఇద్దరిని కాపాడి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కోరుకొండ మండలం కనుపూరుకు చెందిన సేనాపతి వెంకటలక్ష్మి భర్త వీరవెంకట సత్యనారాయణ వేధింపులు భరించలేక మనస్తాపంతో మంగళవారం పుష్కరఘాట్‌కు చేరుకుని గోదావరిలో దూకింది. ఇది గమనించిన బ్లూకోర్ట్ మహిళా కానిస్టేబుల్ ఆమెను కాపాడి వివరాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మంగళవారం రాత్రి పుష్కరఘాట్ వద్ద యానాంకు చెందిన నల్లా దుర్గాదేవి గోదావరిలోకి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడుతుండగా బ్లూకోర్ట్ మహిళా కానిస్టేబుల్ కాపాడి త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది.

కోడిపందేల స్థావరాలపై దాడి

ప్రజాశక్తి - కాజులూరు

కాజులూరు మండలం వంటితాడి లో కోడిపందాలాపై గొల్లపాలెం పోలీసులు దాడిచేశారు. మంగళవారం స్థానికులు అందించిన సమాచారం మేరకు గొల్లపాలెం ఎస్ఐ షేక్ జబ్బీర్ పోలీసుల సాయంతో మెరుపుదాడి చేయగా ఏడుగురు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని 2 కోడిపుంజులు, 2 కత్తులు రూ.3,230లు నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ షేక్ జబ్బీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

శతాధిక వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని దుగ్గుదుర్రు గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సుబ్బాయమ్మ (101) మృతి చెందింది. సుబ్బాయమ్మకు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరు రైల్వేలోనూ, ఇద్దరు సహకార సంఘాల్లోనూ, ఒకరు విద్యాశాఖలోనూ ఉద్యోగం చేస్తున్నారు. సుబ్బాయమ్మ కొంతకాలం నుంచి అనారోగ్యంగా బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. ఆమె మృతికి సర్పంచ్ కట్టా అప్పారావు, ఎంపిటిసి సభ్యులు దంగేటి పద్మ అరుణ్‌కుమార్ సంతాపం తెలిపారు.

గ్యాస్ లీక్ ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

ఇటీవల ఈతకోటలో గ్యాస్ లీకైన ఘటనలో తీవ్ర గాయాలపాలై కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండ వెంకటేశ్వరరావు(39) సోమవారం మృతి చెందాడు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అల ముక న్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నా రు. వెంకటేశ్వరరావు లోగడ స్థానిక లిమిటెడ్ కంపెనీలో పర్మి నెంట్ ఉద్యోగిగా ఎంపిక అవడంతో కుటుంబం ఆనందంగా ఉన్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయిందని భార్య, పిల్లలు రోదిస్తున్న తీరు గ్రామస్తులను కంట తడిపెట్టించింది. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ మహిళ...

ఆత్రేయపురం : చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని మొర్లపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొర్లపాలెం గ్రామానికి చెందిన మొర్ల కుమారి (35) కొంతకాలం నుంచి మానసిక వ్యాధితో బాధపడుతుంది. భర్త నాగేశ్వరరావు వైద్యం చేయించగా అప్పటినుంచి ఇంటి వద్దే ఉంటుంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇంట్లో కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. ఇది గమనించిన స్థానికులు మంటలను అదుపు చేసి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



పోలీసుల అదుపులో జూదరులు

అనారోగ్యంతో వ్యక్తి మృత్యువాత

ప్రజాశక్తి - రాజోలు

మండలానికి చెందిన జర్నలిస్టు పెచ్చేట్టి దుర్గామల్లేశ్వరరావు(మల్లేష్) (35) అనారోగ్యంతో మంగళవారం మతి చెందాడు. మల్లేష్ ప్రస్తుతం హెచ్‌ఎం టివి రాజోలు నియోజకవర్గ విలేకరిగా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 15 రోజులుగా విశాఖపట్నం లోని ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మంగళవారం మతి చెందాడు. మతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజోలు ఎలక్ట్రానిక్, పత్రికా విలేకరులు మల్లేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పోలీసుల అదుపులో 12 మంది జూదరులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం పోలీసు అర్బన్ జిల్లా పరిధిలో కడియం మండలం వేమగిరి శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న 12 మందిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అర్బన్ ఎస్‌పి రాజకుమారికి వచ్చిన సమాచారం మేరకు ఎజిఎస్ ఎస్ఐ శివాజీ, పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 12 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు, రూ. 53,400, 12 ద్విచక్రవాహనాలు, 13 సెల్ ఫోన్‌లు, ప్లాస్టిక్ టేబుల్, 15 కుర్చీలు, పేకలు స్వాధీనం చేసుకున్నారు.

లారీ, రిక్షా ఢీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం కుమ్మరవీధి కొత్త మార్కెట్ సెంటర్‌లో మంగళవారం సాయంత్రం లోడులారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న రిక్షాను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏవిధమైన గాయాలు తగలకపోవడంతో ఊపిరి పీల్చు కున్నారు. సామర్లకోట నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న లోడు లారీ కుమ్మరవీధి సెంటర్‌లో ఎదురుగా తొక్కు రిక్షాలో ఇసుకలోడుతో వస్తున్న తొట్టి రిక్షాను అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అందరూ సురక్షితంగా బయటపడ్డారు.


మాతృవందన యోజన పథకంలో మహిళలు

మాతృ వందన యోజన పథకాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

మాతృవందన యోజన పథకాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారుడూ వినియోగించుకోవాలని డాక్టర్ ఎన్.సుమలత అన్నారు. మండలంలోని చొప్పెల్ల పిహెచ్‌సి పరిధిలో 9 సబ్ సెంటర్లు ఉన్నాయని ఆమె మంగళవారం తెలిపారు. గర్భిణులు వారి పని దినాల్లో జీతభత్యాలు నష్టపోకుండా ఆయా సమయంలో పని వేళల్లో తగిన పోషకాహారం తీసుకోవాలన్నారు. తగినంత విశ్రాంతి తీసుకుంటూ మాతృశిశు మరణాలను తగ్గించుటలో భాగంగా వారు సహకరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకాన్ని ప్రతీ ఒక్కరు నమోదు చేయించుకుని అర్హత పొందాలన్నారు. గర్భిణిలకు మూడు విడతలుగా వెయ్యి, రెండు వెయ్యిలు, పాక్షికంగా నగదు లబ్ధి పొందుటలకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టామన్నారు. ఇందుకు లబ్ధిదారునికి ఆదార్‌కార్డు తప్పనిసరిగా అన్నారు. గత సంవత్సరం జనవరి 1 నుంచి నమోదైన గర్భిణులకు, బిడ్డ తల్లులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు.

పశువుల ఆసుపత్రికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

నియోజకవర్గంలోని నాలుగు పశువుల ఆసుపత్రి భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు తెలిపారు. మంగళవారం వల్లూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేశవరం పశువుల ఆసుపత్రి నిర్మాణానికి రూ.34లక్షలు, కూర్మాపురంలో రూ.34లక్షలు, అలాగే మాచర పశువుల ఆసుపత్రి నిర్మాణానికి రూ.34లక్షలు, వెలగతోడులో రూ.27.50 లక్షలు చొప్పున మంజూరైనట్లు ఆయన తెలిపారు.


పగిలిన పైపులైను రిపేర్ కోసం తీసిన గొయ్యి

మున్సిపల్ సెంటర్లో మళ్లీ పగిలిన పైపులైను

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో మహాత్మగాంధీ పార్కు ఎదురుగా మళ్లీ మంచినీటి పైపులైను పగిలింది. ఇదే ప్రాంతంలో రెండు నెలలకొకసారి పైపులైన్లు పగలడం అలవాటుగా మారిపోయింది. పార్కులో ఉన్న 20 హెచ్‌పి బోరు నుంచి ఇంటర్ కనెక్షన్ పైపులైను ద్వారా ప్రధాన పైపులైనుకు కలిపి నీటిని సరఫరా చేస్తుంటారు. ఈ పైపులైను పగలడంతో కొన్ని ప్రాంతాలకు బోరు నీటి సరఫరా నిలిచిపోయింది. మున్సిపల్ సిబ్బంది పైపులైను రిపేరు పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా అసిస్టెంట్ ఇంజినీర్ సుధాకర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో ఈ రిపేర్ పనులు పూర్తిచేస్తామన్నారు.

దళిత కుటుంబం సమస్యను పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం పట్టణ నడిబొడ్డులో ఉంటున్న దళిత కుటుంబం రోడ్డు సమస్యను పరిష్కరించాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమలాపురంలోని ఏడిద చక్రధర్‌నగర్‌కు చెందిన పల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా బాధితులు మాట్లాడుతూ తాము దళితులమనే వివక్షతో తమపై అధికారులు 2014 నుంచి వివక్ష చూపుతున్నారని తెలిపారు. తాము ఉంటున్న ఇంటికి ఎదురుగా రహదారి లేకుండా చేస్తున్నారని తెలిపారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు దళిత కుటుంబానికి రోడ్డు లేకుండా నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. తక్షణం పల్లేశ్వరరావు కుటుంబానికి రోడ్డు వేయాలని, ఇన్నాళ్లు రోడ్డు వేయకుండా వివక్షత చూపుతన్న మున్సిపల్ అధికారులపైనా, అడ్డుకుంటున్న స్థానికులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వసంతకుమార్, టిఎన్.వరలక్ష్మి, ఎన్.వీరబాబు పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు


మేకలు తినివేయడంతో పొలంలో మిగిలిన మొక్క

తోటను మింగిన మేకలు

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని తొత్తరమాడి గ్రామంలో 2 ఎకరాల పొలంలో వేసిన బొప్పాయితోటను మేకలు, గొర్రెలు మేసేశాయి. మేడప్రోలు గణేశ్వరరావు రెండు ఎకరాల్లో బొప్పాయి సాగును వేశారు. మేకల కాపలాదారులు మేకలను తోలుకుంటూ అటువచ్చారు. కాపలాదారులు మందుతాగి ఫుల్‌గా నిద్రపోయారు. దీంతో మేకలమంద బొప్పాయి తోటపై పడి తోటంతా మేసేశాయి. రైతుకు రూ.80 వేల నష్టం వచ్చింది. ఈమేరకు ఎస్ఐ షేక్‌జానీబాషాకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అడవిపేటలో పల్లె నిద్ర

ప్రజాశక్తి- కాట్రేనికోన

కాట్రేనికోన శివారు అడవిపేట గ్రామంలో మంగళవారం రాత్రి వైసిపి ఆధ్వర్యాన పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి నియోజవర్గ కో-ఆర్డినేటర్ పితాని బాలకృష్ణ ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో వైసిపిదే అధికారమని, ప్రజల కష్టాలు జగన్‌తోనే తీరుతాయని జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలకు వివరించారు. 70 మంది యువకులు, మహిళలు ఆయన ఆధ్వర్యాన వైసిపిలో చేరారు. అనంతరం పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆకాశ సత్యనారాయణమూర్తి, నల్లా నర్సింహమూర్తి, కొప్పిశెట్టి వామన మూర్తి , పాలెపు ధర్మారావు, నీలం బాలయోగి, శివ, శ్రీను, కాశి ప్రసాద్, నర్సింహమూర్తి, దంగేటి మంగారావు పాల్గొన్నారు.

విద్యార్థులతోనే సమాజాభివృద్ధి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అఫీసర్స్ ఎస్.లక్ష్మణస్వామి పేర్కొన్నారు. తారా విద్యాసంస్థల ఆధ్వర్యాన ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రాణేలంక పంచాయతీ పరిధిలో ఎన్ఎస్ఎస్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అర్థిక, సామాజిక సర్వేలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ ఆధార్, బ్యాంకు నెంబరు, ఫోన్ నంబరును అనుసందానించుకోవడం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.సత్తిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

పోలవరం నిర్మాణం కోసం మహా పాదయాత్ర

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాష్ట్రానికి ఆర్థికభారం లేకుండా కేంద్ర ప్రభుత్వమే నిర్మించాలని ఎపిపిసిసి వైస్ చైర్మన్ ఎజెవి బుచ్చి మహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవరం స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యాన గంగిరెడ్డి త్రినాథరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిర్వాసితులకు న్యాయంచేసి పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి పారదర్శకతతో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7న ధవళేశ్వరం నుంచి పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి ఆధ్వర్యాన నిర్వహించే పాదయాత్రలో కార్యకర్తలు పాల్గొని పోలవరం వద్ద జరిగే సామూహిక సత్యాగ్రహాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాదయాత్ర పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగ్గరాజు, ముషిని రామకృష్ణారావు, కాశి లక్ష్మణస్వామి, వడ్డి నాగేశ్వరరావు, పి.ఉదయభాస్కరవర్మ, సబ్బతి శేఖర్, కుడిపూడి శంకరరావు, ఎంపి ప్రసాద్, కాశి అచ్యుతరామయ్య పాల్గొన్నారు.


మహాపాదయాత్ర పోస్టరును ఆవిష్కరిస్తున్న బుచ్చి మహేశ్వరరావు

ధరల సమాచారం

కూరగాయల ధరలు (రైతు బజార్ నిన్నటివి)

కూరగాయలు	(కిలో రూ.	కూరగాయలు	(కిలో రూ.)
టమాటా	34	ఉల్లిపాయలు	25
వంకాయ	14	బంగాళాదుంప	11
వంకాయ(దొమ్మేరు)	14	చేమ, కంద	22, 20
వంకాయ(గులాబి)	12	అల్లం	32
పచ్చిమిర్చి	24	బొబ్బర్లు	24
బెండ	22	పొట్లకాయ	12
కాకరకాయ	22	ఆనబకాయ	10
బీరకాయ	18	అరటికాయ	5
దొండకాయ	18	దోసకాయ	8
కాలీఫ్లవర్	-	కీరదోస	-
క్యాబేజీ	30	పెండలం	28
క్యారెట్	28	బీన్సకాయ-గింజలు	64
చిక్కుళ్లు	32	క్యాప్సకమ్	64
గోరుచిక్కుళ్లు	34	చిలకడదుంప	17
		బఠాణి	26
		బీట్‌రూట్	48

నిత్యావసరాల ధరలు కిలో (రూ.)

కందిపప్పు	70
పెసరపప్పు	80
సెనగపప్పు	85
మినపప్పు	76
ఇడ్లీ రవ్వ	26
మైదా	30
బన్సీనూక	34
పెసలు	30
వెల్లుల్లి	100
పంచదార	42
బెల్లం	52
జీలకర్ర	125
ఆవాలు	45-50
గోకవరం చింతపండు	110
పువ్వు చింతపండు	96
ఎండుమిర్చి	100
వేరుసెనగుళ్లు	110

బియ్యం	50కిలోలు (రూ.)
పిఎల్.మసూరి	1500-1600
సోనామసూరి	1600-2000
కర్నూలు సోనా	1650-2000
బిపిటి	2100-2200
స్టీమ్ సోనా	1350-1600
కళ్యాణి	2700-2900

నూనెలు	కిలో(రూ.)
సన్‌ఫ్లవర్	80
వనస్పతి	66-78
వేరుశనగ	115
గానుగ నూనె	186
పామాయిల్	62
సోయాబీన్	75-80
రైస్‌బ్రాన్ ఆయిల్	65-80

బంగారం

24 క్యారెట్లు (10 గ్రా) 30,850

వెండి (కిలో) 38,575

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి క్వింటాళ్లలో	ధర (నిన్నటి) (రూ॥లలో)
కొత్త కొబ్బరి	10,000
రెండో రకం	
కురిడీ గండేరా (పాత)	11,500
గటగట (పాత)	7,500
గండేరా (కొత్త)	11,000
గటగట (కొత్త)	7,000
నీటికాయ(వెయ్యింటికి)	
పాత(ముక్కుడు)కాయ	10,000- 10,500
కొత్త(పచ్చి)కాయ	10,000- 11,500
కొబ్బరినూనె మార్కెట్	
15 కిలోలకు	2,100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కంటికి (నిన్నటివి)

రకం	గరిష్ఠం రూ.	కనిష్ఠం రూ.
కర్పూర	350	200
చక్రకేళి (తెలుపు)	350	150
చక్రకేళి (ఎరుపు)	500	300
అమృతపాణి	340	250
భుషావళి (పచ్చ)	250	100
దేశవాళి (కూర అరటి)	300	100

అనపర్తి నాన్‌వెజ్ రూ.కిలో

ఫారం	రూ.90
రిటైల్ లైవ్	రూ. 105
బ్రాయిలర్	రూ.147
స్కిన్‌లెస్	రూ.173
కోడిగుడ్డు(రైతు ధర)	రూ.3.75
మటన్	రూ.420
చేప	రూ.150

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్స్ (కిలో ఒక్కటింకి రూ.లలో) నిన్నటివి

20 కౌంట్ - 680	42 కౌంట్ - 380	51-60 - 340
25 కౌంట్ - 500	43- 45 - 380	63-70 - 300
30 కౌంట్ - 440	46-47 - 370	73-80 - 290
32 కౌంట్ - 420	50 కౌంట్ - 360	83-90- 270
40 కౌంట్ - 410		93-100 - 240

నేటి సినిమా

కాకినాడ : తిరుమల : జుమాంజి **వీర్ కమల్ :** 2కంట్రీస్ **ఆనంద్ :** 2కంట్రీస్, **అంజని :** ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్ :** ఒక్క క్షణం, **గీత్ :** జుమాంజి (మార్నింగ్ షో, మ్యాట్నీ) టైగర్ జిందాహై (ఫస్ట్ షో, సెకండ్‌షో) **దేవీస్క్రీన్ 1 :** ఎంసిఎ, **దేవీస్క్రీన్ 2 :** ఆక్సిజన్, **దేవీ స్క్రీన్ -3** 2కంట్రీస్ **శ్రీప్రియ :** ఎంసిఎ **పద్మప్రియ:** హలో **సిఅండ్‌సి-1** ఎంసిఎ, **సిఅండ్‌సి-2 :** హలో, **లక్ష్మి:** ఒక్కక్షణం, **సత్యగౌరి :** గృహం

రాజమహేంద్రవరం :- శ్యామల : రాజా ది గ్రేట్, **కుమారి :** ఎంసిఎ, **అనుశ్రీ సినిమాస్ :** మళ్లీరావా, **రంభ:** 2కంట్రీస్, **ఊర్వశీ :** మళ్లీ రావా..., **మేనక :** జుమాంజి, **స్వామి :** హలో, **అశోక :** ఎంసిఎ, **గీతాఅప్సర :** ఎంసిఎ, **శివజ్యోతి :** 2కంట్రీస్, **నాగదేవి :** జవాన్ **సూర్యాప్యాలెస్ :** ఒక్కక్షణం, **సూర్యామినీ :** జుమాంజి, **రాజా :** ఎంసిఎ **విఎస్‌మహాల్ :** ఎంసిఎ,

ధవళేశ్వరం : మురళీ కృష్ణ : 2కంట్రీస్

అమలాపురం : వెంకట పద్మావతి సినీ ఫ్లెక్స్ (వి.పి.సి) (స్కీన్1) : ఎంసిఎ కంట్రీస్, **(స్కీన్2)** జవాన్ **శ్రీ వెంకటరమణ (ఎసి) :** 2కంట్రీస్ **వెంకటరామ (ఎసి) :** జుమాంజి, **శేఖర్ (ఎసి) (స్కీన్1 :** హలో, **స్కీన్ 2 :** ప్రోజెక్ట్-2, **రమా(ఎసి) :** ఒక్కక్షణం, **శ్రీగణపతి :** ఆక్సిజన్

రంపచోడవరం లలితా : ఎంసిఎ, **చింతూరు : ఓం నవయుగ టాకీస్** ఎంసిఎ, **రాజవొమ్మంగి : శ్రీవెంకటేశ్వర :** ఆక్సిజన్

జన్మభూమిలో నిలదీతలు..


ఆత్రేయపురంలో సమస్యను వివరిస్తున్న మహిళ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఇళ్లు నిర్మించుకున్నా బిల్లుల రాలేదంటూ వాడపల్లిలో మంగళవారం జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో మహిళలు ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీశారు. అప్పులపాలై వడ్డీలు కూడా కట్టలేని పరిస్థితిని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ కర్రిపోతు విమల అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పలు సమస్యలపై అధికారుల మీద ఏకరువు పెట్టడంతో ఎంఎల్‌సి మాట్లాడారు. ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి 70 వేలు, ఎన్ఆర్‌జిఎస్ నుంచి రూ.80 వేలు మంజూరు చేస్తామన్నారు. దీనిపై హౌసింగ్ ఎఇ పరబ్రహ్మం మాట్లాడారు. రూ.70 వేలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోకి జమయ్యాయని మిగతా 80 వేలు ఎన్ఆర్‌జిఎస్ నుంచి వీరి ఖాతాకు జమవుతాయని కొన్ని సాంకేతిక సమస్యల వల్ల ఇబ్బందులు ఏర్పాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి విజయ్‌కుమార్, ఎంపిడిఒ జె.రూన్సీ, ఎఎంసి చైర్మన్ చంద్రరాజు, ఎంపిపి వాకలపూడి వెంకట కృష్ణారావు, వాడపల్లి ఆలయ చైర్మన్ కరుటూరి నరశింహారావు పాల్గొన్నారు..


ఐ.పోలవరంలో సమస్యను వివరిస్తున్న గ్రామస్తుడు

ఐ.పోలవరం : తిళ్లకుప్ప, కేశనకుర్రు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి సభల్లో సమస్యలపై పలువురు అధికారులను నిలదీశారు. 7,500 మంది జనాభా ఉన్న గ్రామంలో 300 మంది మాత్రమే సభలకు హాజరయ్యారు. నాలుగు విడతులగా పెట్టుకున్న అర్జీలు పరిష్కారానికి నోచుకోపోవడంపై అధికారులపై విరుచుకుపడ్డారు. డ్వాక్రా గ్రూపు సభ్యుల ద్వారా కార్యక్రమాలకు ప్రజలను రప్పిస్తున్నారు. గత జన్మభూమిలో 150 కుంటుంబాలకు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకుంటే 17 కుటుంబాలకు మాత్రమే మంజూరు చేశారని, మిగిలిన వారికి ఎందుకు మంజూరు చేయలేదని నిలదీశారు. సభా వేదికమీద ఉన్న ఎంఎల్ఎ సహా పలువురు ప్రజాప్రతినిధులు మౌనంగా ఉంటూ కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, ఎంపిపి ఇందుకూరి పద్మకేశవరాజు, నీటి పంపిణీ సంఘం చైర్మన్ సాగిరాజు సూరిబాబు, జెడ్‌పిటిసి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, సొసైటీ అధ్యక్షులు చిలువూరి సుబ్బరాజు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు కాశి పరివాజ్‌కుమార్, టెలీ కమ్యూనికేషన్ డైరెక్టర్ బీర సత్యకుమారి నియోజకవర్గ జన్మభూమి కమిటీ అధికారి పి.కోటేశ్వరరావు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం : సాగునీటి కోసం రైతులు గగ్గోలు పెడుతున్నా ఇప్పటివరకూ రెడ్డిపల్లి పంటకాలువకు తాగునీరు సక్రమంగా అందించడంలేదంటూ జన్మభూమి కార్యక్రమంలో అధికారులను రైతులు నిలదీశారు. విలసవిల్లిలో మంగళవారం సర్పంచ్ గుంటు అనంతలక్ష్మి సత్యవతి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. రెడ్డిపల్లి పంటకాలువకు సాగునీరు అందక నారుమల్లు వేసుకునే అవకాశం కోల్పోతున్నామంటూ నోడల్ అధికారి సిహెచ్.శ్రీనివాసులు వద్ద రైతులు తమ ఆవేదనను వెళ్లబుచ్చుకున్నారు. ఇరిగేషన్ ఎఇ సునీతాదేవి సమక్షంలో రెండుసార్లు రైతులు తమ గోడును విన్నవించారు. భీమనపల్లి, విలసవిల్లిల్లో గ్రామసభలకు ఇరిగేషన్ ఎఇ గైర్హాజరవ్వడం ఏమిటని ప్రశ్నించారు. శ్రీనివాస్ డిఇతో మాట్లాడారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కాకుంటే ఉద్యమిస్తామని రైతు నాయకుడు దంగుడు బియ్యం సూర్య ప్రకాశరావు హెచ్చరించారు.


సాగునీటి ఎద్దడిపై అధికారులను నిలదీస్తున్న రైతులు

సత్యనారాయణ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అమలాపురం

సత్యనారాయణ సేవలు అభినందనీయమని కిమ్స్ అధినేత కె.సత్యనారాయణరాజు(చైతన్యరాజు) పేర్కొన్నారు. స్థానిక కిమ్స్ ప్రాంగణంలో కోనసీమ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఇటీవల మహాత్మా జ్యోతిరావుపూలే అవార్డుగ్రహీత కడలి సత్యనారాయణను ఘనంగా సన్మానించారని సంఘ ప్రెసిడెంట్ కె.బి.రావు తెలిపారు. గౌరవాధ్యక్షులు ఎన్.లక్ష్మణరావు మాట్లాడారు. సత్యనారాయణ అవార్డు వల్ల ఆర్ఎంపి, పిఎంపి సభ్యులకు గౌరవం తెచ్చిపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌డి రఫీ, ఆర్ఎంపి, పిఎంపి సభ్యులు పాల్గొన్నారు.

రైల్వే పనుల ప్రారంభం పట్ల హర్షం

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ రైల్వేలైన్ పనులు ప్రారంభం కావడంపట్ల కోనసీమ రైల్వేసాధన సమితి హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం రైల్వే పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని కె.ఆర్.ఎస్.ఎస్.నాయకులు సందర్శించారు. జరుగుతున్న పనుల గురించి కంపెనీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.ఎస్.ఎస్. కన్వీనర్ డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం, కల్వకొలను తాతాజీ, సప్పా నాగేశ్వరరావు, ఆర్.వి.నాయుడు, భాస్కరరావు పాల్గొన్నారు.

జన్మభూమిలో రేషన్‌కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - రావులపాలెం

మండలంలో 655 రేషన్‌కార్డులకు దరఖాస్తులు రాగా ఇప్పటికే 219 రేషను కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తహశీల్దార్ సిహెచ్.ఉదయ భాస్కర్ తెలిపారు. ఈ రేషన్ కార్డులను ఆయా గ్రామాల్లో జరిగే జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పంపిణీ చేస్తామన్నారు.

వైసిపి మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నంలంక గ్రామంలో వైసిపి మండల కమిటీ ఎన్నికైంది. వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ మండల సారధులకు పదవీ బాధ్యతలు అప్పగించారు. మండలశాఖ అధ్యక్షునిగా కొమ్ముల రామచంద్రరావు (రాము) పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షునిగా దాకే సుభాష్ చంద్రబోస్, ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా గెడ్డం వెంకటేశ్వరరావు, యువజన విభాగం అధ్యక్షునిగా నెల్లి దుర్గాప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షునిగా అక్బర్ అలీలతో ప్రమాణ స్వీకారం చేయించారు.

'సత్యశ్రీని మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్' లోగో ప్రారంభం

ప్రజాశక్తి - అంబాజీపేట

'సత్యశ్రీని మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్' లోగోను మెగాస్టార్ చిరంజీవి మంగళవారం ఆయన స్వహంలో ఆవిష్కరించారని యర్రా బల రామ్మూర్తి కోనసీమ ఐబ్యాంక్ చైర్మన్ డాక్టర్ యర్రా నాగబాబు తెలిపారు. మండలంలోని కె.పెదపూడిలో ఫౌండేషన్ ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐబ్యాంక్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అయ్యగారి వెంకటేశ్వరరావు, జాతీయ చిరంజీవి యువత అధ్యక్షులు రవణం శ్యామ్‌నాయుడు, గంగాధర్, చందక రామదాసు, పి.మురళి, కొండలరావులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అంతర్గతశక్తిని వెలికితీస్తే అద్భుతాలు

ప్రజాశక్తి -ఆత్రేయపురం

విద్యార్థులకు సరైన శిక్షణిచ్చి వారిలో ఉన్న అంతర్గతశక్తిని వెలికితీస్తే అద్భుతాలు సాధిస్తారని నన్నయ్య యూనివర్సిటీ విసి ముత్యాల నాయుడు అన్నారు. ఆయన మంగళవారం ర్యాలీ గ్రామంలో మ్యాజిక్ హౌస్‌లో భారత్ టాలెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన బ్రెయిన్ కౌన్సెలింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చింతా శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

'ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం'

ప్రజాశక్తి - అల్లవరం

జన్మభూమిలో వచ్చే ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని ఎంఎల్ఎలు, జెసి ఎ.మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అల్లవరం మండలంలో ఏర్పాటుచేసిన తాడికోన, గూడాల గ్రామాల్లో మల్లికార్జున్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులనూ జన్మభూమి గ్రామసభలకు హాజరవ్వాలని అన్నారు. స్థానిక ఎంఎల్ఎ ఆనందరావు మాట్లాడారు. ఏడాదికోసారి జన్మభూమి కార్యక్రమంలోనే దర్శనమిస్తున్నారని సమావేశం దృష్టికి పలువురు గ్రామస్తులు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకటరమణ, ఎంపిపి చింతా రూన్సీ లక్ష్మీగౌరీ, ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, మాజీ ఎఎంసి చైర్మన్ గునిశెట్టి చినబాబు, టిడిపి మండల అధ్యక్షులు దాట్ల గోపిరాజు, తహశీల్దార్ వడ్డి సత్యవతి, ఎంపిడిఒ వి.శాంతామణి, దాసరి అప్పలస్వామి, మడికి మరియమ్మ, గోసంగి స్టాలిన్‌బాబు, సత్యనారాయణమ్మ, సాధనాల వెంకట్రావు, చింతా శ్రీను, పంపిరెడ్డి కాశీ, నూకల శ్రీను, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం : అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు మండలంలోని పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. భీమనపల్లి, విలసవిల్లి పంచాయతీ కార్యాలయాల వద్ద మంగళవారం సర్పంచ్‌లు ఆకేటి అనంతలక్ష్మి, గుంటు అనంతలక్ష్మి సత్యవతి అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య శిబిరాలను ఎంఎల్ఎ ప్రారంభించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంతో పాటు చంద్రన్న సంక్రాంతి కానుక కిట్‌లను ఎంఎల్ఎ ఆనందరావు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి శిరంగు సత్తిరాజు , జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ, ఎఎంసి చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణ మూర్తి, అల్లవరం డిసి చైర్మన్ నిమ్మకాయల చెల్లయ్యనాయుడు, మండల ప్రత్యేకాధికారి సిహెచ్.శ్రీనివాసులు, ఎంపిడిఒ జెఎల్ఎన్ దీక్షితులు, తహశీల్దార్ ఎస్.సుబ్బారావు నాయకులు పాల్గొన్నారు.


ముమ్మిడివరం : మండలంలోని అన్నంపల్లి పంచాయతీపరిధిలో ఎంపిడిఒ డి.రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. నగర పంచాయతీ పరిధిలో 1వ వార్డు రాజుపాలెం వద్ద, 17, 18 వార్డులకు సంబందించి లంకతల్లమ్మ గుడివద్ద నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో చైర్‌పర్సన్ చెల్లి సాంతికుమారి అధ్యక్షతన నిర్వహించారు.

కాట్రేనికోన : ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడడమే లక్ష్యమని జెడ్‌పిటిసి నాగిడి నాగేశ్వరరావు పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం బలుసుతిప్ప , పళ్లంకుర్రు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. సర్పంచ్‌లు సంగాని సూర్యనారాయణ, అమ్మాజీ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభల్లో మండల ప్రత్యేకాధికారి డిఎఫ్ఒ ప్రసూన , తహశీల్దార్ రమేష్, పలు శాఖల అధికారులు , నీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్, ఇత్తనాల బుచ్చి, ఇసుకబట్ల వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు నడింపల్లి సుబ్బరాజు, పిల్లి సురేష్, టి.వీరబాబు పాల్గొన్నారు.

రాజోలు : సమస్యలను పరిష్కరిస్తామని రాజోలు ఎంఎల్ఎ గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మంగళవారం మండలంలో తాటిపాక, కడలి పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరేళ్ల వరలక్ష్మి, ఎంపిడిఒ ఎల్.వి.ప్రసాద్, బోళ్ల వెంకటరమణ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మామిడికుదురు : ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం చేపడుతున్నామని ఎంపిపి మద్దాల సావిత్రి కృష్ణమూర్తి పేర్కొన్నారు. పాశర్లపూడిలంక, లూటుకుర్రు, ఆదుర్రు, మాకనపాలెం గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు అధ్యక్షతన మంగళవారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిడిఒ, రామ శివాజీ ఎంఆర్ఒ చిన్నబాబు, జెడ్‌పిటిసి సభ్యులు విత్తనాల మానిక్యాలల రావు, వైస్ ఎంపిపి గుబ్బల వెంకట సత్యనారాయణ, సూదా బాబ్జి పాల్గొన్నారు.

అమలాపురం : సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. 5,6వ వార్డుల్లో జన్మభూమి- మా ఊరు 5వ విడత కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఎల్ఎ ఆనందరావు, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, పట్టణ నాయకులు మెట్ల రమణబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి పాల్గొన్నారు.


అల్లవరంలో చంద్రన్న కానుకను అందిస్తున్న ఎంఎల్ఎ, జెసి

ఎంఎల్ఎ సీటు ఖరారుపై వైసిపి నాయకుల హర్షం

ప్రజాశక్తి - అయినవిల్లి

పి.గన్నవరం కో-ఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబుకు ఎంఎల్ఎ సీటు ఖరారు కావడంతో వైసిపి నాయకులు హర్షం వ్యక్తంచేశారు. అమలాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి పిల్లి సుభాష్ చంద్రబోస్ సీటు కొండేటి చిట్టిబాబుకే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాస్‌రావు, జిజ్జి. .జి.నాగబాబు, ప్రసాద్, గన్నవరపు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

కోకో సాగుపై శిక్షణ

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని అయినవిల్లిలంకలో ఉద్యానవన పరిశీలన స్థానం అంబాజీపేటవారు కోకో రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. పశ్చిమ గోదావరి జిల్లా డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ దిలీప్‌బాబు మాట్లాడారు. ప్రతి కొబ్బరితోటలోనూ అంతర పంటగా కోకోసాగు చేయొచ్చన్నారు. ఆదాయం బాగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పద్మ, చలపతి, అయినవిల్లిలంక సర్పంచ్ నక్కా మాణిక్యాంబ, సత్యనారాయణ, ఉద్యానవనశాఖ అధికారి అమర్‌నాథ్, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా మామిడికుదురు ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మంగళవారం 9వ వార్డుల్లో సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంక్షేమ పథకాలు ప్రయోజనంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.వి.సత్యనారాయణ, కోఆర్డినేటర్ వై.లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ విగ్రహం ధ్వంసం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

నార్కెడిమిల్లిలో మాజీ సర్పంచ్ మద్దింశెట్టి వెంకన్న విగ్రహాన్ని గుర్తుతెలియని కొందరు సోమవారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు. వెంకన్న హయాంలో గ్రామాన్ని అభివృద్ధిపథంలో తీర్చిదిద్దడంతో ఎస్‌సికాలనీలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించారు. మంగళవారం తెల్లవారుజామున కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు ఆ ఏరియాలో పికెటింగ్ ఏర్పాటుచేశారు. ఎవరు ధ్వంసం చేశారన్నది వివరాలు తెలియరాలేదు. ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్‌ను వివరణ కోరగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదూ అందలేదన్నారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
తూర్పు గోదావరి
బుధవారం 3 జనవరి 2018

సిరితోనే మనోబలం..

వారికి వినబడదు.. వారి పనులు వారు చేసుకోలేరు... మరొకరిపై పూర్తిగా ఆధారపడిన వారు. వయసు పెరిగినా మనసు ఎదగని వారు.. అమాయకత్వంతో ఉన్న వారికి ఎంతో ఆప్యాయత, ప్రేమను, తోడును అందించాల్సి ఉంటుంది. అటువంటి పిల్లలను సాకాలన్నా ఎంతో ఓర్పు, సహనం ఉండాలి.. అటువంటిది ఒక్కరా.. ఇద్దరా.. వందల మంది మానసిక విద్యార్థులకు భరోసా కల్పిస్తూ వేల మందిని తమ కాళ్లపై నిలబడేలా చేసింది 'సిరి'. వారి పనులు వారు చేసుకునేలా తర్ఫీదునిస్తూ వారి మనోబలాన్ని పెంచుతోంది. మానసిక వికలాంగులను తీర్చిదిద్దుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న సిరి మానసిక పాఠశాల గురించి ఆదర్శంలో...

ఆదర్శం

ప్రజాశక్తి - సామర్లకోట

దాశెట్టి గోపీదేవి మానసిక వికలాంగుల కోసం 1994లో సిరి మానసిక వికలాంగుల పాఠశాలను స్థాపించారు. అప్పటి నుంచి సొంత ఖర్చులు, దాతలు సాయంతో పాఠశాలను నడుపుతున్నారు. తొలుత 30 మందితో ఈ పాఠశాలను ప్రారంభించారు. ప్రస్తుతం 200 మంది విద్యార్థులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. ప్రత్తిపాడు, ఆనూరు తదితర రెండు బ్రాంచిలలో పాఠశాలను ప్రారంభించారు. 2000 సంవత్సరం వరకూ ఎటువంటి సహాయ సహకారాలూ లేకపోయినా ఒకే లక్ష్యంతో సొంత డబ్బులు, దాతల సహాయ సహకారాలతో ఓర్పు, సహనంతో పిల్లలను తీర్చిదిద్దుతూ ముందుకెళ్తోంది. 2000లో ప్రభుత్వ గుర్తింపు పొందింది. ఈ సేవలకు ప్రభుత్వం నుంచి పదిసార్లు సోషల్‌వర్కర్ అవార్డులొచ్చాయి.

చిన్ననాటి నుంచే సేవాగుణం

చిన్నతనంలో ఒకగ్రామంలో మానసిక వికలాంగులను చూసి ఇటువంటి పిల్లలకు సేవలు చేయాలని నిర్ణయించుకున్నారు. అటువంటి పిల్లలకోసం తెలుసుకునేందుకు మెంటల్ స్పెషల్ ఎడ్యుకేషన్ పూర్తి చేశారు. సామర్లకోటలో తమ తాతాగారు ఇంట్లో పాఠశాలను ప్రారంభించారు.

విద్యార్థులకిచ్చే శిక్షణ

ఇక్కడ ఐదేళ్ల నుంచి 18 ఏళ్లలోపు పిల్లలకు శిక్షణుంటుంది. విద్యార్థులకు స్పెషల్ ట్రైనింగ్, ఫిజియో ట్రైనింగ్, స్పీచ్‌థెరపీ, ఒకేషనల్ ట్రైనింగ్ వంటి వాటిపై శిక్షణిస్తున్నారు. విద్యార్థులకు డిటర్జంట్ పౌడర్ తయారీపై ప్రత్యేక శిక్షణ, బాలికలకు టైలరింగు, ఎంబ్రాయిడర్ వంటి వాటిపై ప్రత్యేక శిక్షణిస్తున్నారు. ఇప్పటి వరకు 20 ఏళ్లలో 32 వేల మంది విద్యార్థులను ఇలా తీర్చిదిద్దారు.



సేవా పురస్కారం అందుకుంటున్న గోపీదేవి



శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయురాలు



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు



విద్యార్థులకు బహుమతులందిస్తూ...

కష్టమైనా ఇష్టంగా చేస్తున్నా...

ఏమీ తెలియని మానసిక వికలాంగులకు తక్కువ ఇంటిలిజెన్స్ ఉంటుంది. వారు గ్రహించుకోలేరు. ఏది మంచో, ఏది చెడో తెలియని పరిస్థితి ఉంటుంది. అటువంటి వారిని మార్చడం చాలాకష్టంతో కూడుకున్న పనే. అయినప్పటికీ పాఠశాలను ఏర్పాటుచేసి అటువంటి విద్యార్థులకు తగిన టీచర్లను ఏర్పాటుచేసి వారిలో మనోధైర్యం నింపుతున్నాం. ఎటువంటి ఫీజులు లేకుండా ఐదేళ్ల నుంచి 18 ఏళ్ల వరకూ ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తూ శిక్షణిస్తున్నాం.

దాశెట్టి గోపీదేవి, పాఠశాల అధినేత

తక్కువ ఖర్చుతో హోమియో వైద్యం

ప్రజాశక్తి- కాకినాడ

తక్కువ ఖర్చుతో అందరికీ హోమియో వైద్యం అందుబాటులో ఉందని జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామ్ హోమియోపతి ఆస్పత్రి అధినేత ఎస్.శ్రీనివాసరావు చెప్పారు. హోమియో వైద్య విధానం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలపై ఈ వారం హలోడాక్టర్‌లో...

హలో డాక్టర్

హోమియో వైద్యంలో ఎటువంటి వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉంది

హోమియో వైద్యంలో అన్ని రకాల వ్యాధులకూ సంబంధించి చికిత్స అందుబాటులో ఉంది.

హోమియో మందులు వాడితే వేడి చేస్తుందనే అపోహల్లో నిజమెంత..?

హోమియో మందులు వాడితే వేడిచేస్తుందనే అపోహల్లో నిజం లేదు. ఈ మందులను వాడటం వల్ల రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. తద్వారా సంపూర్ణంగా వ్యాధి నివారించొచ్చు. హోమియో వైద్యంతో ఎటువంటి సైడ్ ఎఫెక్టులు ఉండవు.

ఎటువంటి వ్యాధులకు సంబంధించి హోమియోలో ప్రత్యేకంగా చికిత్స ఉంది.

మెదడు వ్యాపు, చికిన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ , కీళ్లవాతం, సోరియాసిస్ తదితర వ్యాధులకు సంబంధించి ప్రత్యేకంగా చికిత్స అందుబాటులో ఉంది. ఆయా వ్యాధుల నివారణకోసం పలు నూతన పరిశోధనలు జరిగాయి.

క్యాన్సర్ వ్యాధికి సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయా..?

క్యాన్సర్ ప్రథమ, ద్వితియదశలో ఉన్నప్పుడు హోమియో మందులు వాడితే నివారించొచ్చు.

మూత్రపిండాలు వ్యాధికి సంబంధించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి

హోమియో వైద్యవిధానంలో మూత్రపిండాల వ్యాధికి సంబంధించి తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో నయం చేసుకునేందుకు మందులు అందుబాటులో ఉన్నాయి. ఆకలి మందగించడం, శరీరంలో కాళ్లకు నీరుపట్టడం, నిద్రలేకపోవడం, అలసట, మూత్రానికి తక్కువగా వెలుతుంటే ఈ వ్యాధి లక్షణాలు ఉన్నట్లే.

గుండె వ్యాధులకు సంబంధించి ఎటువంటి చికిత్స అందిస్తారు

గుండె రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టినప్పుడు తీసుకోవాల్సిన వైద్యం హోమియోలో అందుబాటులో ఉంది. ఎటువంటి ఆపరేషన్ లేకుండానే దీనికి సంబంధించి మందుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు.

ఎయిడ్స్‌కు సంబంధించి హోమియోలో మందులు అందుబాటులో ఉన్నాయా..?

ఎయిడ్స్ వ్యాధికి సంబంధించి మందులకోసం విస్తృతంగా పరిశోధనలు జరిగాయి. దీనిలో భాగంగా పాము విషం నుంచి మందును తయారు చేసేలా ప్రణాళికలు తయారవుతున్నాయి.



అనారోగ్యంగా ఉండే వారికి మీరిచ్చే సలహా..?

ప్రతి మనిషీ జీవన స్థితిగతుల్లో మార్పుల వల్ల అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. శారీరక శ్రమ చేయడం, ఆహార నియమాలు, నిత్యం వ్యాయామం వంటివి చేయడం వల్ల అనారోగ్యాల నుంచి బయటపడే అవకాశం ఉంది.

సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారా..?

ఇండియన్ హోమియోపతి అసోసియేషన్, ఎన్‌విఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యాన హోమియో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం. దీనిలో భాగంగా ఇప్పటికే నగరంలోని మున్సిపల్, జెడ్‌పి తదితర పాఠశాలలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ శాతాన్ని పరీక్షించాం. అవసరమైన వారందరికీ ఉచితంగా మందులను పంపిణీ చేశాం.

ప్రజా పోరాటాలకు సిద్ధంకండి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాజమహేంద్రవరం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ చెప్పారు. ఈనెల 4, 5 తేదీల్లో రాజమహేంద్రవరంలో సిపిఎం జిల్లా మహాసభలు జరుగనున్న నేపథ్యంలో ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చిస్తామని చెప్పారు. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా, యువతను మార్క్సిజం వైపు నడిపించేందుకు కృషి చేస్తామన్నారు.

మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చ

మార్క్సిజం వైపు యువతను తీసుకెళ్తాం

పార్టీ బలోపేతమే లక్ష్యం

ప్రజాశక్తితో సిపిఎం రాజమహేంద్రవరం జిల్లా కార్యదర్శి టి.అరుణ్

ప్రస్తుతం జరిగే మహాసభలకు ఉన్న ప్రత్యేకత ఏమిటి?

ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ వర్గం ప్రజలపై తీవ్ర భారాలు మోపుతున్న నేపథ్యంలో దేశంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు వీరి పాలన దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, అట్టడుగువర్గాల ప్రజలపై తీవ్ర దాడి చేస్తుంది. ఈ నేపథ్యంలో ఈ జిల్లాలో మన్యంలోని 11 మండలాల్లోని గిరిజన సమస్యలు, రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం సమస్యలు, విద్యార్థి, యువజన, మహిళలు, మధ్యతరగతి ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ మహాసభలు జరుగుతున్నాయి.

గత మహాసభల నుంచి ఇప్పటివరకు ఈ మూడేళ్లలో చేసిన ప్రధానమైన ఉద్యమాలు ఏమిటి?

జిల్లాలో ప్రజా సమస్యలను విస్తారంగా తీసుకోవడం జరిగింది. సిపిఎం నిర్మాణం రీత్యా రెండు జిల్లా కమిటీలను గతంలో ఏర్పాటుచేసింది. రాజమహేంద్రవరం కేంద్రంగా మన్యాన్ని కలుపుతూ 18 మండలాలకు సంబంధించిన జిల్లా మహాసభ ఇప్పుడు జరుగనుంది. ఈ ప్రాంతంలో ప్రత్యేక జిల్లా కమిటీ ఏర్పాటయ్యాక విస్తారమైన గిరిజన సమస్యల పరిష్కారం కోసం విస్తారమైన ఉద్యమాలు జరిగాయి. గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించాలని, మన్యంలో నాణ్యమైన విద్యనందించాలని, గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, వైద్యం అందరికీ అందుబాటులో ఉంచాలని, గిరిజనులకు పౌష్టికాహారం అందించాలని, మలేరియా, కాళ్లవాపు వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి గిరిజనులను కాపాడాలని అనేక అంశాలపై ఉద్యమాలు నిర్వహించింది. కార్మిక రంగంలో రాజమహేంద్రవరం, కడియం, పేపర్‌మిల్లులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పక్షంగా అనేక ఉద్యమాలు నిర్వహించాం. అసంఘటిత రంగంలోని ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలు, స్కీం వర్కర్ల సమస్యలు, బిల్డింగ్ కార్మికుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాం. అనేక ప్రజాపోరాటాలకు పార్టీ మద్దతు పలికింది. మధ్యతరగతి రంగంలో వివిధ తరగతుల పోరాటాలకు సిపిఎం మద్దతిచ్చింది. ఉదాహరణకు బిఎస్‌ఎన్‌ఎల్, పోస్టల్, మెడికల్, కాంట్రాక్ట్ లెక్చరర్లు, ఎల్‌ఐసి తదితర ప్రజా ఉద్యమాలకు సిపిఎం మద్దతు ఇచ్చింది. ఉపాధ్యాయ సమస్యల పోరాటాల్లోనూ సిపిఎం పాల్గొంది. వారి ఉద్యమాలకు మద్దతు ఇచ్చింది. ఇపిఎఫ్, సిపిఎఫ్, పించనుదారులు చేసిన ఆందోళనకు సిపిఎం మద్దతు పలికింది. అన్ని తరగతులు చేసిన పోరాటాలకు సిపిఎం ఈ మూడేళ్ల కాలంలో పూర్తి మద్దతు ప్రకటించింది. పిడింగొయ్యిలో దళితులు సామాజిక బహిష్కరణకు గురైనప్పుడు వారి పోరాటానికి సిపిఎం మద్దతు ఇచ్చింది. పురుషోత్తపట్నం రైతుల పోరాటాలకు సిపిఎం మద్దతు పలికింది. మన్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించింది. పుష్కరాల సమయంలోనూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించింది.

ఇటీవల కాలంలో సిపిఎంపై, పార్టీ నాయకులపై నిర్బంధం పెరిగిందా?

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నాయి. దీన్ని వ్యతిరేకిస్తున్న సిపిఎంను ఈ ప్రభుత్వాలు టార్గెట్ చేశాయి. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు సిపిఎపై కక్షతో ఉన్నారు. దీనికి కారణం సిపిఎం ప్రజా సమస్యలపై పోరాడటమే. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు, పురుషోత్తపట్నం బాధితులు అనేకరంగాల ప్రజలు ఆందోళన సాగిస్తున్నప్పుడు వారికి మద్దతుగా నిలిచిన సిపిఎం నాయకులను అరెస్ట్ చేయడం, ముందుగానే వారిని గృహనిర్బంధం చేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారింది. చింతూరులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించిన సందర్భంగా మాజీ ఎంపీ మిడియం బాబూరావును పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. బస్సు దిగగానే ఆయన్ను అరెస్ట్ చేసి నిర్బంధించారు. ప్రత్యేక హోదా కోసం బంద్ నిర్వహించిన సందర్భంలో రాజమహేంద్రవరంలో అనేకమంది నాయకులను అరెస్ట్ చేయగా, పోలీసులు నిర్దాక్షిణ్యంగా సిపిఎం నాయకులను చేతులు, కాళ్లు పట్టుకుని ఈడ్చడం వంటి అనేక సంఘటనలు జరిగాయి. ఛలో అమరావతి సందర్భంగా తనతో పాటు అనేక మందిని గృహనిర్బంధం చేశారు. చింతూరులో బంద్ సందర్భంగానే కాకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ ఆందోళన చేపట్టినా ప్రతిసారీ అరెస్ట్‌లు, గృహనిర్బంధాలు సర్వసాధారణంగా మారాయి. ముద్రగడ పాదయాత్ర సందర్భంలోనూ సిపిఎం నాయకులకు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అణచివేత ధోరణికి నిదర్శనం. సిపిఎంనే కాకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న అన్ని పార్టీల నాయకులపైనా నిర్బంధాన్ని ప్రయత్నించడం ప్రభుత్వానికి అలవాటుగా మారింది.

CPM 22వ జిల్లా మహాసభలు 2018 జనవరి 4,5

ప్రజలు ఉద్యమాల్లోకి స్వచ్ఛందంగా రాగలుగుతున్నారా?

సమస్యలు వచ్చినప్పుడు ప్రజలు ప్రతిచోటా ఉద్యమిస్తున్నారు. వారి ఉద్యమాలకు సిపిఎం అండగా ఉంటుంది. 2017 ఆగస్టు 1న చట్టి హైవేను ముట్టడించాం. అయితే ఈ ముట్టడి కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలే కాకుండా వందలాది గ్రామాల నుంచి గిరిజనులు తరలివచ్చారు. సమస్యలు ఉన్నప్పుడు ప్రజలు కూడా స్పందించి ఉద్యమాల్లోకి వస్తున్నారు. పురుషోత్తపట్నం రైతులు తమకు జరిగిన అన్యాయానికి నిరసన తెలిపిన సందర్భంలో ఉద్యమించిన సందర్భంలో సిపిఎం వారికి అండగా ఉంది.ప్రత్యేక హోదా విషయంలో పార్టీలతో నిమిత్తం లేకుండా విద్యార్థులు స్పందించారు. నోట్ల రద్దు సందర్భంగా మహిళల బంగారానికి లెక్క చెప్పాలని కేంద్రం ప్రకటించిన సందర్భాల్లో మహిళలు, ప్రజలు ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. మద్యానికి వ్యతిరేకంగా మహిళలే కాకుండా, స్థానికులు, ప్రజలు స్వచ్ఛందంగా ఉద్యమాలు చేపట్టారు. ఆ ఉద్యమాలకు సిపిఎం అండగా నిలిచింది.

ప్రాజెక్టులను కమ్యూనిస్టులు అడ్డుకుంటున్నారని ప్రభుత్వాలు చేస్తున్న విమర్శలపై మీరేమంటారు?

పోలవరం నిర్వాసితులకు పూర్తి పరిహారం అందించాలని సిపిఎం ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేసింది. నిర్వాసితులు 2013 భూసేకరణ చట్టాన్ని కచ్చితంగా అమలుచేయాలని డిమాండ్ చేశాం. అయితే తాము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు, నిర్వాసితులకు న్యాయం చేయాలని మాత్రమే ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అయితే ప్రభుత్వం తాము ప్రాజెక్టులను అడ్డుకుంటున్నామని తప్పుడు ప్రచారం చేస్తోంది. తమపై తరచూ నింద వేయడం తప్ప నిర్వాసితులకు మాత్రం ప్రభుత్వం న్యాయం చేయడం లేదు. పరిశ్రమలలో కార్మికుల చట్టాలు అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాజమహేంద్రవరంలోని ఇంటర్నేషనల్ పేపర్‌మిల్లు కార్మికులను అన్యాయంగా యాజమాన్యం తొలగించింది. వారిని తక్షణం విధుల్లోకి చేర్చుకోవాలని సిపిఎం ఉద్యమించింది. కార్మికులకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తుంటే అది తప్పని మేము చెబుతున్నాం. ఇది ఎలా అభివృద్ధిని అడ్డుకోవడం అవుతుంది? అభివృద్ధి పేరుతో వినాశనానికి ప్రభుత్వం పాల్పడుతుంది. దీనినే మేము వ్యతిరేకిస్తున్నాం.

రానున్న ఎన్నికల్లో మీ కార్యాచరణ ఏమిటి?

సిపిఎం ప్రజా పునాది బలంగా ఉన్న ప్రాంతాల్లో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని పోటీ చేస్తాం.

ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద భావజాల విస్తరణపై...?

మన్యంలోనూ, రాజమహేంద్రవరంలోనూ ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద కార్యకలాపాలు విస్తరిస్తోంది. రాజమహేంద్రవరాన్ని కేంద్రంగా చేసుకుని తమ కార్యకలాపాలు విస్తరిస్తోంది. మందిరాలు నిర్మించడం, మన్యంలో గిరిజనులను తీర్థయాత్రలకు తీసుకెళ్లడం వంటి పనుల ద్వారా వారిలో మతోన్మాదాన్ని ఎక్కించేందుకు, మతోన్మాద భావజాలాన్ని ఎక్కించేందుకు ప్రయత్నిస్తోంది. రాజమహేంద్రవరంలో ఇలాంటి ప్రయత్నాలు చాలా చేసింది. బిజెపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ ముస్లింలు, దళితులను టార్గెట్ చేస్తోంది. బిజెపి అధికారంలోకి వచ్చిన [illegible] రాజమహేంద్రవరంలోని ఆజాద్‌చౌక్‌లో ముస్లింలు, దళితుల మధ్య తగాదా పెట్టేందుకు ప్రయత్నించింది. అయితే అందరూ శాంతియుతంగా, సామరస్యంగా ఉండటంతో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు సాగలేదు. ఇటీవల రాజమహేంద్రవరంలోని లాలాచెరువులో మశీదు మౌజన్ హత్యకు కుట్ర చేసిన సంఘ విద్రోహ శక్తులను పట్టుకోవడంలోనూ ప్రభుత్వం విఫలమైంది. ముస్లిం, హిందువుల మధ్య గొడవలు సృష్టించేందుకు వారు చేసిన ప్రయత్నాలు రాజమహేంద్రవరంలోని ప్రజలు విఫలం చేశారు.

బిజెపి, టిడిపి ఇచ్చిన ఎన్నికల హామీల అమలు విషయంలో మీ ఉద్యమ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలిచ్చింది. అయితే వాటిని నెరవేర్చడంలో విఫలమైంది. కేంద్రంలో అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తానని చెప్పింది. అధికారంలోకి వచ్చాక ఆ మాట మర్చిపోయింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని ప్రకటించి ఇప్పటికీ పూర్తిగా మాఫీ చేయలేకపోయారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేయాలని, తాము ఇప్పటికే ప్రభుత్వానికి నిలదీస్తున్నాం. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాలపై ఎన్నికల హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ప్రజలను కదలిస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగభృతి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడంలోనూ విఫలమైంది. మన్యంలో ప్రత్యేక డిఎస్‌సి నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఆ పని చేయలేదు. ఈ హామీలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కార్యాచరణ రూపొందించాం.

ఈ మహాసభల్లో ఏయే అంశాలపై చర్చిస్తారు?

ఈ మహాసభల్లో ప్రజా సమస్యలపై పూర్తిగా చర్చిస్తాం. పార్టీని బలోపేతం చేసే అంశాలపైన చర్చించడం జరుగుతుంది. మార్క్సిజాన్ని ఈతరం యువతలో తీసుకెళ్లడం కోసం ఏం చేయాలనే అంశంపై చర్చిస్తాం.

మహాసభల సందర్భంగా ప్రజలకు మీరిచ్చే సందేశం?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలు కష్టాల్లో ఉన్నారు. వారిని అనేక సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ సమస్యలపై ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలి. నూతన ఆర్థిక విధానాల ఫలితంగా పాతికేళ్ల కాలంలో ప్రజా జీవితం చిన్నాభిన్నమైంది. సాంస్కృతికరంగాన్ని కూడా మార్కెట్ సరుకుగా మార్చేశారు. మానవత్వం, నైతికత వంటి వాటిని పెట్టుబడిదారీశక్తులు మార్చేశాయి. నూతన టెక్నాలజీని అభివృద్ధి కోసం కాకుండా ప్రజల ఆలోచనాస్థాయిని మందగింపచేసే విధంగా ఉంది. ఈనేపథ్యంలో ఐక్యపోరాటాలు మాత్రమే మార్గం. అందుకు ప్రజలంతా సిద్ధం కావాలి.

:: ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి ::

ప్రజా ఉద్యమాలకు మద్దతివ్వండి

సిపిఎం జీపు జాతా ప్రారంభం

3 రోజుల పాటు సాగనున్న జాతా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఈ నెల 4,5 తేదీల్లో రాజమహేంద్రవరంలోని రివర్‌బేలో ప్రారంభం కానున్న సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా ప్రజలను చైతన్యం చేసేందుకు జీపుజాతా మంగళవారం ప్రారంభమైంది. నందం గనిరాజు సెంటర్ వద్ద ఉన్న సిపిఎం కార్యాలయం నుంచి ఈ జాతాను నగర కార్యదర్శి పోలిన వెంటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తున్న పాలకుల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం చేస్తున్న ప్రజాఉద్యమాలకు అందరూ మద్దతివ్వాలని కోరారు. అనంతరం జాతా రాజమహేంద్రవరం నగరంలోని హైటెక్ బస్టాండు, క్వారీ ఏరియా, ఆనంద్‌నగర్, పేపరుమిల్లు, కోటిలింగాలపేట, ఆదెమ్మదిబ్బ, గోకవరం బస్టాండ్ మీదుగా సాగింది. ఈ జాతా బుధ, గురు వారాల్లో వివిధ ప్రాంతాల్లో సాగుతుంది. ఈ జాతాలో జె.అబ్బాయిరెడ్డి, ఎన్.రంగ, కె.రమణ, కె.ఎస్.వి.రామచంద్రరావు, ఎస్.సోమేశ్వరరావు, పి.దివ్య, పి.తులసి, ఎన్.రాజు, పి.వెంకటరమణ పాల్గొన్నారు.

జీపుజాతా సాగిన ప్రాంతాల్లో ప్రజానాట్యమండలి కళాకారులు డప్పుదరువు, పాటలతో హోరెత్తించారు. ఈనెల 4న జరగనున్న సిపిఎం బహిరంగ సభకు తరలిరావాలని జాతా కోరింది. ప్రజా సమస్యలపై పార్టీ చేసిన పోరాటాలను వివరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ కళాకారులు గీతాలు ఆలపించారు.



జెండాను ఊపి జాతాను ప్రారంభిస్తున్న పోలిన వెంకటేశ్వరరావు

4న సిపిఎం బహిరంగ సభ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 4న రాజమహేంద్రవరంలోని సుబ్రహ్మణ్య మైదానంలో మధ్యాహ్నం 2.30 గంటలకు బహిరంగ సభ జరగనుంది. ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు కోటిపల్లి బస్టాండ్ నుంచి ప్రదర్శన ప్రారంభం కానుంది. శ్యామలాసెంటర్, మెయిన్‌రోడ్, పుష్కరఘాట్ మీదుగా సుబ్రహ్మణ్య మైదానానికి ప్రదర్శన చేరుకోనుంది. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు డాక్టర్ మిడియం బాబూరావు, ఎన్.కృష్ణమూర్తి, దడాల సుబ్బారావు ప్రధాన వక్తలుగా పాల్గొనున్నారు. ఈ బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కార్యవర్గ సభ్యులు పాల్గొనున్నారు. బహిరంగ సభ సందర్భంగా గిరిజన సంప్రదాయ నృత్యాలు, ప్రజానాట్యమండలి కళాకారుల అభ్యుదయ గీతాలు ప్రత్యేక ఆకర్షణ కానున్నాయి.

ఈ సభ అనంతరం రాత్రి 6 గంటలకు రాజమహేంద్రవరంలోని రివర్‌బే ప్రాంగణంలో 150 మంది ప్రతినిధులతో ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. ఈ సభలో ప్రారంభ ఉపన్యాసం అనంతరం కార్యదర్శి నివేదిక, తీర్మానాలు, చర్చలు ఉంటాయి.

ఈనెల 5న జరగనున్న ప్రతినిధుల మహాసభకు భద్రాచలం ఎంఎల్ఎ సున్నం రాజయ్య హాజరుకానున్నారు. 5వ తేదీ ఉదయం 8.30 గంటలకు ప్రారంభం కానున్న ప్రతినిధుల సభలో కార్యదర్శి నివేదికపై చర్చించారు. అనంతరం అనేక తీర్మానాలను సభ ఆమోదించనుంది. ఆ తర్వాత జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరగనుంది.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని గుడా చైర్మన్ గన్ని కృష్ణ అన్నారు. మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు తన తల్లిదండ్రులు లక్ష్మి, సుందరరావు పేరిట లాలాచెరువు మున్సిపల్ గ్రౌండ్‌లో మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్‌ను గుడా చైర్మన్ గన్ని కృష్ణ మంగళవారం టాస్ వేసి ప్రారంభించారు. క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు కొంతసేపు క్రికెట్ కూడా ఆడారు. డివిజన్ కార్పొరేటర్, వైసిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గుత్తుల మురళీధరరావు బౌలింగ్ చేయగా గన్ని కృష్ణ బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులను జ్ఞాపకం చేసుకుంటూ వారి పేరుతో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రతి ఏటా నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలిచేందుకే క్రీడా స్ఫూర్తితో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, మాజీ



క్రికెట్ ఆడుతున్న గన్ని

కార్పొరేటర్లు కంచుమర్తి చంటి, కొయ్యల రమణ, స్వర్ణాంధ్ర నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు, 50వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జి మరుకుర్తి రవియాదవ్, అగురు ధనరాజు, విజ్జిన మధు, ఉల్లం రవి, ఉప్పులూరి జానకిరామయ్య, పుట్టా దొరబాబు, ఆనెం చంటి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో 30 టీమ్‌లు పాల్గొంటున్నాయని ప్రతిరోజు ఐదు మ్యాచ్‌లు జరుగుతాయని అజ్జరపు వాసు తెలిపారు.

ముఖ్యమంత్రికి మేడా శ్రీనివాస్ లేఖ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలోని మసీదులో పవిత్ర సందేశాల ద్వారాగొప్ప సేవలందిస్తున్న ఫరూక్ హత్య విచారణకు ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. హత్యకు గురైన ఫరూక్ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. మృతుని కుటుంబానికి రూ.20లక్షలు గౌరవ పరిహారంగా విడుదల చేసి, వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేవిధంగా తక్షణ ఆదేశాలు జారీ చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదర్శాన్ని చాటుకోవాలని ఆయన ముఖ్యమంత్రిని లేఖలో కోరారు. ముఖ్యమంత్రికి రాసిన లేఖను మంగళవారం పోస్టులో పంపించి నకలును విడుదల చేశారు. ఈ కేసు కాలయాపన లేని విధంగా గురుతర బాధ్యతగా నిర్దిష్టమైన అతిస్వల్ప కాలవ్యవధిలో తీర్పు చెప్పే విధంగా ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసి పౌరభద్రతను కాపాడాలని కోరారు. ఫరూక్ హత్య కేసులో ఎటువంటి కాలయాపన లేకుండా యుద్ధప్రాతిపదికన నిందితుడిని పట్టుకున్న రాజమహేంద్రవరం అర్బన్ ఎస్‌పి బి.రాజకుమారి, కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్పందించిన ఎపి ఇంటెలిజెన్స్ డైరక్టర్ జనరల్ ఎ.బి.వెంకటేశ్వరరావు, ఎపి సిబిడి డైరెక్టర్ జనరల్ ద్వారక తిరుమలరావు, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, సబ్‌కలెక్టర్‌లకు, అవిశ్రాంత సేవలు అందించిన క్లూస్‌టీంలను ఆయన ప్రశంసించారు.

ఇందిరాసత్యనగర్‌వాసుల సమస్యపై సానుకూల స్పందన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక 44, 47వార్డుల పరిధిలోని ఇందిరాసత్యనగర్‌వాసుల సమస్యపై జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించారని అఖిలపక్షం నాయకులు తెలిపారు. అఖిలపక్షం తరపున లోక్‌సత్తా నాయకుడు ఎ.వి.రాజగోపాల్, మహిళా సంఘం తరపున యడ్ల లక్ష్మి, ఆమ్‌ఆద్మీపార్టీ తరపున రాజాజీనాయుడు, కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్.వి.శ్రీనివాస్, ఎన్ఎస్‌యు నాయకుడు భేరిమోహిత్, బిసి సంక్షేమసంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి కొల్లివెలసి హారికలు మంగళవారం కాకినాడలో జిల్లాకలెక్టర్ కార్తికేయమిశ్రాను, జాయింట్ కలెక్టర్-2 జె.రాధాకృష్ణమూర్తిని, జిల్లా రెవెన్యూ అధికారులను కలిశారు. ప్రిన్సిపల్ సెక్రటరీకి బాధితులు పెట్టుకున్న అర్జీపై విచారణ జరపమని తమకు వచ్చిందని, దీనిపై సమగ్రంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు కొల్లివెలసి హారిక తెలిపారు. బాధితులకు న్యాయం చేస్తామని అధికారులు సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు.

పలు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక 50వ వార్డు కార్పొరేటర్ గుత్తుల మురళీధరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సభలో శాసన మండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు, గుడా చైర్మన్ గన్ని కృష్ణ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. మేయర్ పంతం రజనీ శేషసాయి మాట్లాడుతూ 50వ వార్డులో రూ.14 కోట్లతో 61 పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మరుకుర్తి రవియాదవ్, కాశీ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ఏడవ వార్డులో జరిగిన జన్మ భూమి- మాఊరు కార్యక్రమానికి మేయర్ పంతం రజనీ శేషసాయి అధ్యక్షత వహించి మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమం వల్ల ప్రజల సమస్యలు ప్రజల వద్దనే పరిష్కరించవచ్చన్నారు. సిటీ ఎంఎల్ఎ డాక్టర్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో పేదప్రజల సొంతింటి కల నిజం చేస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ విజయ రామరాజు మాట్లాడుతూ ఇళ్లస్థలాల కోసం మొత్తం 18 వేల ధరఖాస్తులు వచ్చాయని, దశల వారీగా ఇళ్ళు కేటాయింపు ఉంటుందని తెలిపారు.

కోరుకొండ : మండలంలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం కనుపూరు, గాదరాడ, బొల్లెద్దపాలెం, కోటికేశవరం గ్రామాల్లో తహశీల్దార్ రియాజ్‌హుస్సేన్, ఎండిఒ మహేశ్వరరావు రెండు బృందాలుగా ఈ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యులు మళ్ల అప్పలనరసారావు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం : 50, 2, 3, 4, 5, 6, 7, 8 డివిజన్‌లలో జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సభలకు మేయర్ పంతం రజనీశేషసాయి, నగర ఎంఎల్ఎ ఆకుల సత్యనారాయణ, ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, కమిషనర్ వి.విజయరామరాజు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. డివిజన్ కార్పొరేటర్లు గుత్తుల మురళీధర్, పితాని లక్ష్మీకుమారి, మేడపాటి షర్మిలారెడ్డి, బొంత శ్రీహరి, తలారి ఉమాదేవి, మజ్జి మౌనిక, కోరుమెల్లి విజయశేఖర్, వర్రే శ్రీనివాసరావు అధ్యక్షతన జన్మభూమి డివిజన్ సభలు జరిగాయి.

సీతానగరం : మండలంలో పురుషోత్తపట్నం, వంగలపూడి, సింగవరం, చినకొండేపూడిలలో గ్రామసభలు నిర్వహించారు. తహశీల్దార్, ఎంపిడిఒలు వేర్వేరుగా రెండు బృందాలుగా ఏర్పడి ఒక్కొక్క బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున కార్యక్రమాన్ని నిర్వహించారు. సిహెచ్‌సి వైద్యశిబిరాలను ఏర్పాటుచేసింది. చినకొండేపూడిలో చంద్రబాబు ప్రసంగిస్తున్న ఆయన మాటలను అను కరిస్తూ దుగ్గిరాల శ్రీనివాసరావు చేసిన మిమిక్రీ అందరినీ ఆకట్టుకుంది.

రాజమహేంద్రవరం అర్బన్ : జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు చురుగ్గా పాల్గొని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలకు తెలియజేసి అందరికీ అందేటట్లు సహకరించాలని ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్ కోరారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం, ఆటల పోటీలను దత్తత గ్రామాలైన హుకుంపేట, పిడింగొయ్యి, కోలమూరు, గాడాల, కాతేరులలో నిర్వహించి ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను అందజేస్తామన్నారు.

రాజమహేంద్రవరం రూరల్ : మండల ప్రత్యేకాధికారి ఎడి రామ్‌సాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ సాయితేజ వర్మ హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధి రూరల్ ఎంఎల్ఎ బుచ్చయ్యచౌదరి శస్త్ర చికిత్స అవ్వడంతో రాలేకపోయారు. చంద్రన్నబీమా, ఇన్సూరెన్స్‌లు ఆరుగురికి, కొత్త రేషన్‌కార్డులు, తదితర సంక్షేమపథకాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.పోసియ్య, మండల అభివృద్ధి అధికారి సుబ్బారావు, విద్యాశాఖాధికారి కె.నర్సింహారెడ్డి, మండల జన్మభూమి కమిటీ సభ్యులు నార్ని వాసుదేవ పాల్గొన్నారు.

ఐదో విడత జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో పించన్ల పంపిణీ జరగకపోవడంతో వచ్చిన వారు నిరాశతో వెనుతిరుగుతున్నారని వైసిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 50వ వార్డు కార్పొరేటర్ గుత్తుల మురళీధరరావు విమర్శించారు. ఐదో విడత జన్మభూమిలో మొదటి రోజున తమ వార్డులోనే కార్యక్రమం జరిగినప్పటికీ పింఛన్ల ఊసేలేదన్నారు. ఐదో విడత పూర్తయ్యేలోగా పింఛన్లు ఇస్తారో లేదో చెప్పాలన్నారు.

నేడు దోసకాయలపల్లిలో జన్మభూమి

ప్రజాశక్తి - మధురపూడి

ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం కోరుకొండ మండలం దోసకాయలపల్లి, నిడిగట్ల గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం న్విహించనున్నారు. దీనిలో భాగంగా ప్రజల నుంచి ప్రజా సమస్యలపై ఫిర్యాదులు సేకరించి, ప్రజల మధ్యనే పరిష్కరించనున్నట్లు జన్మభూమి కమిటీ సభ్యులు మింగి లక్ష్మీనారాయణ తెలిపారు. నర్సాపురం, జంబూపట్నం గ్రామాల్లో కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

'శ్రీలలితకు న్యాయం చేయాలి '

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తనకు న్యాయం చేయాలని రెండు రోజులుగా రూరల్ మండలం కొంతమూరు, ఎంప్లాయీస్ కాలనీలో అత్తవారి ఇంటి ఎదుట దీక్ష చేస్తున్న అంబటిపూడి శ్రీలలితకు న్యాయం చేయాలని బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దాస్యం ప్రసాద్ డిమాండ్ చే:ఇరు. దీక్ష చేస్తున్న శ్రీలలితను దాస్యం ప్రసాద్, రూరల్ మండలం అధ్యక్షులు విత్తనాల శివవెంకటేష్ మంగళవారం కలుసుకుని జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాస్యం ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా శ్రీలలితను భర్త రవీంద్ర విడిచిపెట్టి తల్లిదండ్రులు వద్ద ఉంటూ విలాసవంతమైన జీవితాన్ని గడుపడం సరికాదన్నారు. తనకు న్యాయం చేయమని అత్తింటి వారిని కోరగా వారూ కూడా సహకరించకపోగా దాడులకు తెగబడటం దారుణమన్నారు. శ్రీలలితకు న్యాయం జరిగే వరకు బిసి యువజన సంఘం ఆమెకు మద్దతుగా నిలుస్తుందన్నారు. విషయాన్ని అర్బన్ ఎస్‌పి దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ఉల్లూరి రాజు, రూరల్ ప్రధాన కార్యదర్శి మైసర్ల సంతోష్, శ్యామ్, నాని, సతీష్, సంజు, ఐ రాజు, యువ నాయకులు పాల్గొన్నారు.

నేడు 'గుడా' కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం కార్పోరేషన్

గుడా కార్యాలయాన్ని రాజమహేంద్రవరంలో బుధవారం ప్రారంభిస్తున్నారు. నగరపాలక సంస్థ ఆవరణంలోని పాత మున్సిపల్ ఆఫీసు భవనంలో గుడా కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, మేయర్ పంతం రజనీ శేషసాయి, సిటీ ఎంఎల్ఎ ఆకుల సత్యనారాయణ, రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కమిషనర్ విజయరామరాజు, కార్పొరేటర్లు, గుడా అధికారులు, మున్సిపల్ అధికారులు, పాల్గొంటారు.

'సూర్యచంద్ర'లో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - సీతానగరం

క్రిస్మస్, నూతన సంవత్సరం పండుగల సందర్భంగా చినకొండేపూడి సూర్యచంద్ర హైస్కూల్ యాజమాన్యం పాఠశాల విద్యార్థులకు క్రైస్తవుల ఆచారం ప్రకారం శాంతాక్లాజ్ తాతయ్య వేషధారణలో బహుమతులను ప్రతి విద్యార్థికి అందించారు. అనంతరం ప్రతి విద్యార్థికి తమ వ్యక్తిగత ఫొటోతో 2018 క్యాలెండర్‌ను 1,150 మంది విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కె.కుమారరెడ్డి, కార్యదర్శి కె.ప్రసన్నరెడ్డి, హెచ్ఎం సిహెచ్ ఫణీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేత

ఎన్ఎంసిని నిరసిస్తూ ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం అర్బన్

ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సెల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ పిలుపు మేరకు రాజమహేంద్రవరం మెడికల్‌రిప్స్ యూనియన్ ఎన్ఎంసి చట్టానికి వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌తో కలిసి స్థానిక సబ్‌కలక్టర్ ఆఫీసు వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్‌రిప్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ఐయుడి.కృష్ణ, మాట్లాడుతూ ఎన్ఎంసి చట్టం ద్వారా వైద్యరంగానికి రాజకీయ రంగు పులుముతున్నారన్నారు. కార్యదర్శి రణదీప్‌సింగ్ మాట్లాడుతూ ఈ చట్టం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యం భారం అవుతుందన్నారు. ఈ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు లవకుమార్, రజాక్, గోపాల్, సిరీష్, రామకృష్ణ, వెంకటరమణ, రాజమణికంఠ, శ్రీధర్, తాహేర్, నాయుడు పాల్గొన్నారు.

'శ్రీ ఆదర్శ' విద్యార్థుల స్వచ్ఛభారత్ ర్యాలీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పరిసరాల పరిశుభ్రతే ప్రగతికి సోపానమని, ఆరోగ్యానికి మూలమని చాటుతూ 'స్వచ్ఛభారత్' కార్యక్రమాన్ని దానవాయిపేటలోగల శ్రీఆదర్శ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్కూల్ కరస్పాండెంట్ మేడపాటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. తొలుత పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంచేసిన విద్యార్థులు అనంతరం స్కూల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. దానవాయిపేట మెయిన్‌రోడ్, ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రౌండర్‌పార్క్‌ల మీదుగా ర్యాలీ సాగింది. స్థానికులకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.రమాదేవి, డైరెక్టర్ ఆదిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికే జన్మభూమి'

సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమిని ప్రభుత్వం నిర్వహిస్తుందని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. మంగళవారం వివిధ గ్రామాలు, వార్డుల్లో జన్మభూమి సభలు జరిగాయి. ఈ సభల్లో వారు పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులను అందించారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

కాకినాడలోని 5వ వార్డు పేర్రాజుపేట మున్సిపల్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన జన్మభూమిలో సిటీ ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. నగరంలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాలను వివరించారరు. నగరంలో పేదలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నల్లబిల్లి సుజాత, బండి సత్యనారాయణ, అంబటి క్రాంతి, అడ్డూరి వరలక్ష్మి, టిడిపి నగర అధ్యక్షులు సుంకర తిరుమలకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాకినాడ రూరల్ మండలం నేమాం, పి.వెంకటాపురం గ్రామాల్లో ఆయా సర్పంచులు కాటూరి కొంబాబు, లక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. చిన్నారులు ప్రవల్లిక, సిద్ధాల సాంస్కృతిక ప్రదర్శనలను ఆకట్టుకుఆన్నయి. వారిని ఎంఎల్‌ఎ దంపతులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుల్లా సుధా, వైస్ ఎంపిపి కర్రి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాజులూరులో రామచంద్రపురం ఆర్‌డిఒ బి.రాజశేఖర్ ఆధ్వర్యంలో చెలపాక, పల్లిపాలెం, గొల్లపాలెం, కర్లంపూడి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌ఎ తోట త్రిమూర్తులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తమకు ఎలాంటి గుర్తింపు ఇవ్వట్లేదని, ఉత్సవ విగ్రహాలుగా ఉన్నామని ఎంపిటిసి సభ్యులు కాల సత్యనారాయణ సభలో గగ్గోలు పెట్టారు. పెదపూడి మండలం రాజుపాలెంలో జరిగిన 5వ విడత జన్మభూమిలో ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. పైన గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి జుత్తుక సూర్యకుమారి పాల్గొని మాట్లాడారు. కరప మండలం వేళంగిలో జన్మభూమి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఒడిఎఫ్‌పై ర్యాలీ నిర్వహించారు. అరట్లకట్లలో సర్పంచ్ కంటే సావిత్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాసరావు పాల్గొన్నారు. తాళ్లరేవు మండలం పిల్లంక, గోవలంకలో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, జెసి ఎ మల్లికార్జున్ పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తమ గ్రామాన్ని పట్టించుకోవాలని కొత్తలంక గ్రామస్తులు జెసికి మొరపెట్టుకున్నారు.



కాకినాడలో ఎంఎల్‌ఎ వనమాడిని నిలదీస్తున్న మహిళలు

జన్మభూమి సందర్భంగా ర్యాలీ

ప్రజాశక్తి- సామర్లకోట

జన్మభూమి కార్యక్రమం సందర్భంగా మంగళవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ ఐ.శారదాదేవి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఉపాధ్యాయ, ఉపాధేయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమేశ్వరాలయంలో మంత్రి చినరాజప్ప పూజలు

ప్రజాశక్తి- సామర్లకోట

స్థానిక భీమేశ్వరస్వామి ఆలయంలో ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ పండితులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు మహంకాళి వెంకటగణేష్, దూది రాజు, చైర్మన్ కంటే జగదీష్‌మోహన్, కార్యనిర్వాహణాధికారి పులి నారాయణమూర్తి పాల్గొన్నారు.

ఉపాధి పనులు పూర్తిచేయాలని డిమాండ్

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలో చొల్లంగి, చొల్లంగిపేట, పటవల, బొడ్డు వెంకటాయపాలెంలో ఉన్న ఉన్నత పాఠశాలలో ఆట స్థలాలు, రన్నింగ్ ట్రాక్ నిర్మాణాలకు ఒక్కొక్క పాఠశాలకు రూ.4లక్షల చొప్పున సుమారు రూ.20లక్షలు నిధులు కేటాయించారన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ భవనాలను త్వరితగతిన పూర్తిచేయాలని దీనికి అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

పెండింగ్ క్లెయిమ్స్‌ను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సంఘం సమావేశం స్థానిక కార్యాలయంలో మోరుకుర్తి సూరిబాబు అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొయ్యల రమణ, సత్తిబాబు మాట్లాడారు. 50 ఏళ్లు దాటిన ప్రతి భవన నిర్మాణ కార్మికునికి నెలకు రూ.3 వేలు పింఛను ఇవ్వాలన్నారు. పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం సంఘం నాయకులు అడబాల రాము, దంట్ల గోపాలకష్ణ, దాసరి చినరావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరణం విశ్వనాథం, పప్పుల వీరబాబు, కరణం శ్రీను, సుంకర సత్తిబాబు, ఒమ్మి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల కోసం కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి- కాకినాడ

కూల్చిన చోటే ఇళ్లను కేటాయించాలంటూ రాజమహేంద్రవరం ఇందిరా సత్యనగర్ వాసులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంఘం జాతీయ నాయకులు కె.హారిక, ఎఐకెయంఎస్ జిల్లా నాయకులు జనుపల్లి సత్తిబాబు, ఇళ్ల పోరాట కమిటీ నాయకులు వెంటపల్లి భీమశంకర్, బిసి సంఘం నేత పంపన రామకృష్ణ తదితరులు మాట్లాడారు. 50 ఏళ్ల క్రితం నుంచి 150 పేద కుటుంబాలు ఇందిరాసత్యనగర్ ప్రాంతంలో ఉంటున్నాయన్నారు. ఇళ్లకు సంబంధించి కరెంటు బిల్లులు, కుళాయి బిల్లులు కార్పొరేషన్‌కు చెల్లిస్తున్నారని తెలిపారు. ఇటీవల ఓ ప్రయివేటు సంస్థ నిర్మించనున్న మల్టీప్లెక్స్ థియేటర్ కోసం కొన్ని ఇళ్లను కూల్చేశారని తెలిపారు. ఆ సమయంలో తాము అడ్డుకున్నామన్నారు. అనంతరం ఇళ్ల వద్ద హెచ్చరిక నోటీసులు అంటించారని వాపోయారు. అప్పటి నుంచి తామంతా తీవ్ర ఆంధోళనతో ఉన్నామని తెలిపారు. సమస్య పరిష్కరించాలని 23 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామన్నారు. తక్షణం తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు వినతిపత్రం అందించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. దీనిపై పూర్తి నివేదిక అందించాలని డిఆర్‌ఒను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు ఎంవి.రాజ్‌గోపాల్, ఆప్ నాయకులు రాజాదినాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న బాధితులు

'చేనేత కార్మికులను ఆదుకుంటాం'

ప్రజాశక్తి కాకినాడ రూరల్

చేనేత కార్మికులను ఆదుకుంటామని చేనేత, హస్తకళల చైర్మన్ పాలి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం నాగమల్లి జంక్షన్‌లో గల లేపాక్షి బజార్‌ను ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి దంపతులు, మేయర్ సుంకర పావని ప్రారంభించారు. నాణ్యమైన నమ్మకమైన వస్తువులు కావాలంటే లేపాక్షి బజార్‌కు రావాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వం చేనేత కార్మికులకు రూ.14 కోట్లను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకునేందుకు తమ వంతు క షి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ పేరాబత్తుల లోవబాబు, మట్టా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

పగోడా స్కూల్‌కు రూ.12 వేల విరాళం

ప్రజాశక్తి- కాకినాడ

నగరంలోని పగోడా స్కూల్‌లో విద్యార్థులు కుర్చునేందుకు బల్లల కోసం ముగ్గురు దంత వైద్యులు రూ.12వేలు విరాళాన్ని మంగళవారం అందించారు. స్థానిక వార్ఫురోడ్డులో గల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ దంత వైద్యులు డాక్టర్ రావు, డాక్టర్ జమ్మి శిరీష, నగర డెంటల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ఈ మొత్తాన్ని హెచ్ఎంకు అందించారు. అనంతరం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రయంలో రవిచంద్, పొల్నూరి శిరీషా, చైతన్య, దీప్తి, అమృత తదితరులు పాల్గొన్నారు.

పరిష్కారం అంతంతమాత్రమే...

ప్రజాశక్తి - కోటనందూరు

గ్రామీణ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రవేశ పెట్టిన జన్మభూమి కార్యక్రమం అనుకన్న లక్ష్యాన్ని చేరట్లేదు. నాలుగు విడతలుగా జరిగిన జన్మభూమిలో అర్జీలను సైతం నేటికీ పరిష్కరించలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్లు ఎన్‌టిఆర్, గృహ నిర్మాణం, రేషన్‌కార్డు, భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించిన దాఖలాలు లేవు. వీటిని పరిష్కరించే సర్వాధికారం అధికారులకు లేదు. ఆయా గ్రామాలలో ఉన్న జన్మభూమి కమిటీలకే ఈ అధికారం ఉండటం వల్ల చలా సమస్యలు పరిష్కారానికి నోచుకోవట్లేదు. కోటనందూరు మండల పరిధిలో 16 పంచాయతీలున్నాయి. నాలుగో విడత జన్మభూమిలో 928 మంది రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నారు. 325 మందివి ఆన్‌లైన్ చేశారు. 64 కార్డులు మాత్రమే పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. అలాగే పింఛన్ల కోసం 492 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో139 మందికి మాత్రమే పింఛన్లు మంజూరయ్యాయి. మరుగుదొడ్ల కోసం 2,645 మంది దరఖాస్తు చేసుకుంటే 1,983 నిర్మాణాలు పూర్తి అయ్యాయి. వీరిలో 300 మందికిపైగా నిధులు మంజూరు కాలేదు. ఎన్‌టిఆర్ గృహాల కోసం 600 మంది దరఖాస్తు చేసున్నారు. వీరిలో 321 మందికే మంజూరు చేశారు. 150 ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యాయి. మరో 150 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. వీటికి బిల్లులు విడుదల చేయలేదు. మిగిలిన 21 ఇళ్లు ఇప్పటి వరకు మొదలు పెట్టలేదు. జన్మభూమి కమిటీ ఆమోదం ఇవ్వకపోవడతో ఇవి మొదలు కాలేదు. వారందరూ ప్రస్తుతం జరుగుతన్న జన్మభూమిలోనైనా న్యాయం జరుగుతుందని చూస్తున్నారు.

4న జిల్లా జెఎసి సమావేశం

కాకినాడ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ సాధన కోసం ఈ నెల 4న జెఎసి సమావేశం నిర్వహిస్తున్నామని ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి జిల్లా కన్వీనర్ టి.కామేశ్వరరావు తెలిపారు. ఎన్‌జిఒ అసోసియేషన్ భవనంలో ఆరోజు మధ్యాహ్నం 2గంటలకు జిల్లా జెఎసి చైర్మన్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. సిపిఎస్‌కు వ్యతిరేకంగా నిర్వహించే ఉద్యమాల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.

200 మందికి వైద్యపరీక్షలు

కాకినాడ : జన్మభూమి సందర్భంగా మంగళవారం రేచర్లపేట హైస్కూల్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో 200 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటకుమార్, సత్యమూర్తి పాల్గొన్నారు.

అవగాహనతోనే సంక్షేమ పథకాల సద్వినియోగం

ప్రజాశక్తి - తాళ్లరేవు

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, బీమా పథకాలను కార్మికులంతా సద్వినియోగం చేసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్కల రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం తాళ్లరేవు పంచాయతీలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలపై సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడారు. జిల్లాలో 3లక్షల మంది భవన నిర్మాణ రంగ కార్మికులున్నారని తెలిపారు. సుమారు లక్షమంది మాత్రమే పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. నెలకు 300 మంది మాత్రమే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. పథకాలపై ప్రచారం చేయడానికి 2018 క్యాలండర్‌ను తీసుకొచ్చామని తెలిపారు. కార్మికులకు అందే పథకాలపై తగిన సమాచారం ఈ క్యాలెండర్‌లో పొందుపర్చామని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో వివాహం జరిగితే ప్రభుత్వం ద్వారా రూ.20వేలు, కుమార్తె కాన్పు సమయంలో ఇద్దరు కుమార్తెలకు ఒక్కొక్కరికి రూ. 20వేలు చొప్పున ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రమాదాల బారిన పడి తాత్కాలిక అంగవైకల్యం కలిగితే తక్షణ సాయంగా రూ.9వేలు, మేజర్ అంగవైకల్యమైతే రూ.25 వేలు అందుతాయన్నారు. కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5.20లక్షలు, సహజ మరణమైతే రూ.80 వేలు వరకూ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ పథకాలను వినియోగించుకోవడానికి ప్రతి కార్మికుడు రూ.110 చలానా తీసుకుని జిల్లా లేబర్ ఆఫీస్‌కు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో రూ.1,100 కోట్లు నిధులు ఉన్నాయన్నారు. ఈ నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని తెలిపారు. జిల్లాలో 1,800 క్లెయిమ్‌లను పరిష్కరించాల్సి ఉందన్నారు. సంక్షేమ బోర్డు నిధులు కార్మికులకు అందించడానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయానలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి టేకుమూడి ఈశ్వరరావు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వల్లు రాజుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.తణుకురాజు, తాళ్లరేవు మండల తాపీమేస్త్రీ సంఘం నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



సర్పంచికి వివరిస్తున్న నాయకులు

రోటరీ సేవలు అభినందనీయం

కాకినాడ : రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కెవిఎస్.ఆంజనేయమూర్తి అన్నారు. మంగళవారం క్లబ్ 75వ వార్షికోత్సవం, ఆంజనేయమూర్తి 75వ పుట్టినరోజును నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులు చోడవరపు మూర్తి మాట్లాడుతూ సేవలతోనే ఏ మనిషికైనా గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం ఆంజనేయమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ వాకచర్ల సూర్యం, వీరభద్రారెడ్డి, జికె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభల్లో తగ్గిన దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

జన్మభూమి గ్రామసభల్లో గతంకంటే అర్జీలు తగ్గాయని అధికారులు తెలిపారు. మంగళవారం దివిలి, చంద్రమాంపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో తిరుపతిలో పింఛన్ల కోసం 21, రేషన్‌కార్డుల కోసం 13, ఇతర సమస్యలపై 34 దరఖాస్తులు అందాయయన్నారు. దివిలిలో పింఛన్ల కోసం 29, రేషన్‌కార్డుల కోసం 2, ఇతర సమస్యల పరిష్కారం కోసం 4 దరఖాస్తులు అందాయన్నారు. పెద్దాపురం 1,2,3,4 వార్డుల్లో 102 అర్జీలు మాత్రమే అందాయని మున్సిపల్ కమిషనర్ బిఆర్.శేషాద్రి తెలిపారు. ఇందులో 1వ వార్డులో 2, 2వ వార్డులో 43, 3వ వార్డులో 11, 4వ వార్డులో 46 ఉన్నాయన్నారు.

'ప్రజాసంకల్ప యాత్రతో ప్రభుత్వానికి వణుకు'

ప్రజాశక్తి - ఏలేశ్వరం

జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రతో ప్రభుత్వానికి భయం పట్టుకుందని వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి అలమండ చలమయ్య అన్నారు. సంకల్ప యాత్ర 50వ రోజుకు చేరుకోవడంతో స్థానిక బాలాజీచౌక్ సెంటర్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్తా ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కె.నూకాపతిరావు, కౌన్సిలర్ శామంతుల సూర్యకుమార్, గాంధీ, కూనపురెడ్డి సీతారామ్, ఇజ్జనగిరి ప్రసాద్, వరుపుల నెహ్రూ, తదితరులు ఉన్నారు.

'ఆదిత్య' ఆధ్వర్యాన ఒడిఎఫ్ సర్వే

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల బృందం మంగళవారం రంగంపేట మండలంలో దొడ్డిగుంట, సింగంపల్లి గ్రామాల్లో ఒడిఎఫ్ సర్వే నిర్వహించిందని ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ దొడ్డిగుంట, సింగంపల్లి గ్రామాల్లో రెండు రోజుల పాటు సర్వే నిర్వహించారు. 75 శాతం వివరాలు సేకరించామన్నారు. మరుగుదొడ్లు ఉన్నప్పటికీ చాలా మంది వినియోగించట్లేదన్నారు. కొన్ని నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. మరుగుదొడ్ల ఆవశ్యకతపై ప్రజలకు వివరించి, కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ శివకుమార్, మణివర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

82 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ క్యాంపస్‌లో గల పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 82 మంది విద్యార్థులు పిఎఫ్ఐజడ్ఇఆర్, హెచ్ఒఎస్‌సిఐఆర్ఎ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికయ్యారని విద్యాసంస్థల వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు విశాఖ బ్రాంచిలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వీరికి శిక్షణ సమయంలో నెలకు రూ. 13,500 గౌరవ వేతనం లభిస్తుందన్నారు. ప్రిన్సిపల్ ఎస్‌పివిఎస్.కుమార్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ సిబ్బంది శిక్షణ, ప్లేస్‌మెంట్ విభాగం వారి శిక్షణ వల్లే ఈ విజయాలు సాధించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆదిత్య క్యాంపస్ డైరక్టర్ ఎన్. శ్రీనివాసరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.మాధవరావు తదితరులు అభినందించారు.

అంతర్ యూనివర్సిటీ జూడో పోటీలకు జిల్లా విద్యార్థులు

ప్రజాశక్తి - జగ్గంపేట

చండీగడ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 9 నుంచి నిర్వహించనున్న అంతర్ యూనివర్సిటీ జూడో పోటీలకు జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారని జిల్లా జూడో సెక్రటరీ టివివి.రమణ తెలిపారు. ఈనెల 9 నుంచి మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలకు జెఎన్‌టియుకె నుంచి ఐదుగురు విద్యార్థులు, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ నుంచి నలుగుగురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపల్, యాజమాన్యం, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్భాటంగా జన్మభూమి సభలు

మండలంలో 5వ విడత జన్మభూమి గ్రామసభలు మంగళవారం ఆర్భాటంగా జరిగాయి. పలు గ్రామాల్లో జరిగిన ఈ సభల్లో స్థానిక ఎంఎల్‌ఎలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

సమస్యల పరిష్కారానికి జన్మభూమి దోహద పడుతుందని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం పెద్దాపురం మండలం దివిలి, తిరుపతి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు కొత్తెం వెంకటశ్రీనివాసరావు(కోటి), మొయిళ్ల కృష్ణమూర్తిల అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివిలి గ్రామానికి చెందిన 145 మంది విద్యార్థులకు మంజూరైన రూ.1.74 లక్షల స్కాలర్ షిప్‌లను అందించారు. తొండంగి మండలం వేమవరంలో జరిగిన గ్రామసభలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు పాల్గొన్నారు. ప్రజాసమస్యలపై మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుని మార్కెట్ యాడ్ చైర్మన్ యనమల కృష్ణుడు, కలెక్టర్ కార్తీకేయమిశ్రా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమిని ప్రభుత్వం నిర్వహిస్తుందని జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం గండేపల్లి మండలం జడ్. రాగంపేట, నీలాద్రిరావుపేట గ్రామాల్లో సర్పంచ్ దేవరపల్లి సత్యనారాయణ, గజ్జి లక్ష్మిగంగారావు ఆధ్వర్యంలో ఎంపిడిఒ కె.రమేష్ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏలేశ్వరం మండలం మర్రివీడు, ఏలేశ్వరం, అన్నవరంలో జరిగిన జన్మభూమిలో ఎంఎల్‌ఎ వరుపుల సుబ్బారావు పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు అందించారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట, గుర్రప్పాలెం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమిలో జెడ్‌పి చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ పాల్గొన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లస్థలాలు, గృహ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుడేల రాణి, వైస్ ఎంపిపి మారిశెట్టి భద్రం తదితరులు పాల్గొన్నారు. పెద్దాపురంలోని 1,2,3,4 వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు పేరెళ్లి వెంకటలక్ష్మి, ఆకుల కృష్ణబాపూజీ, శెట్టి సుబ్బలక్ష్మి, ఓడిమాని గంగాభవాని అధ్యక్షత జరిగిన గ్రామసభల్లో మున్సిపల్ చైర్మన్ సూరిబాబురాజు పాల్గొన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. అనంతరం పలు వీధుల్లో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్తిపాడు మండలం వాకపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వరుపుల సుబ్బారావు, ఎంఎల్‌సి అంగులూరి లక్ష్మీశివకుమారి పాల్గొన్నారు. పోతులూరులో జరిగిన గ్రామసభల్లో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం లిబరేషన్ నాయకులు అధికారులను నిలదీశారు. రౌతులపూడి మండలం దిగువాసివాడ, గంగవరం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలకు జనం కరువయ్యారు. ఈ కార్యక్రమాలకు ఎంపిపి ఇటంశెట్టి సూర్యభాస్కరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



అన్నవరంలో బైటాయించిన వైసిపి నాయకులు

అన్నవరంలో రసాభాస

అన్నవరంలో మంగళవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమం అధికార, ప్రతిపక్షాల వాగ్వాదాలతో రసాభాసగా మారింది. అధికారులు జన్మభూమి ప్రగతి గురించి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తుండగా వైసిపి పట్టణ అధ్యక్షులు రాయవరపు భాస్కరావు ఆధ్వర్యంలో నాయకులు అడ్డుకున్నారు. గత జన్మభూమిలో అర్జీలు ఎంతవరకూ పరిష్కరించారో చెప్పాలని పట్టుబట్టారు. వేదిక వద్ద బైటాయించారు. దీంతో టిడిపి నాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే వైసిపి నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలు గందరగోళానికి గురయ్యారు. అనంతరం అధికారులు జన్మభూమి ముగిసినట్టు ప్రకటించి వెళ్లిపోయారు.

మంత్రులను కలిసిన డిసిసిబి చైర్మన్లు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రాష్ట్రంలో డిసిసిబి చైర్మన్లు మంగళవారం జిల్లాకు చెందిన మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్పలను కలిశారు. తునిలో మంత్రి యనమల రామకృష్ణుడిని, ప్రత్తిపాడులో మంత్రి చినరాజప్పను కలిశారు. అనంతరం ఆప్కాబ్ వైస్ చైర్మన్ వరుపుల రాజా నివాశంలో సమావేశమయ్యారు. డిసిసిబి బ్యాంకుల అభివృద్ధిపై చర్చింఆరు. ఈ సందర్భంగా రాజా మాట్లాడారు. మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వారు వచ్చారను. డిసిసిబి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం డిసిసిబి చైర్మన్ జగన్మోహనరావు, విశాఖపట్నం డిసిసిబి చైర్మన్ ఎస్.సుకుమార్‌వర్మ, పశ్చిమ గోదావరి డిసిసిబి చైర్మన్ ఎం.వెంకటేశ్వరావు, కృష్ణాజిల్లా డిసిసిబి చైర్మన్ పి.వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్దాపురం : మండలంలోని తిరుపతి గ్రామంలో రూ.74 లక్షలతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం ప్రారంభించారు. పూర్తయిన అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుడాల రమేష్, జెడ్‌పిటిసి సభ్యులు సుందరపల్లి శివనాగరాజు, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షులు కొత్తెం వెంకటశ్రీనివాసరావు(కోటి), ఎఎంసి చైర్మన్ ముత్యాల రాజబ్బాయి, తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, ఆర్‌డిఒ వి.విశ్వేశ్వరావు, తహశీల్దార్ జి.వరహాలయ్య, ఎంపిడిఒ పి.వసంతమాధవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులతో కేబుల్, పైపులు ధ్వంసం

పెద్దాపురం : పెద్దాపురం పట్టణ పరిధిలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల వల్ల బిఎస్ఎన్ఎల్ కేబుల్ నెట్‌వర్క్, పెద్దాపురం మున్సిపాలిటీ మంచినీటి సరఫరా పైపులైన్లు ధ్వంసమవుతున్నాయి. 15 రోజులుగా పట్టణపరిధిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా జెసిబితో గోతులు తీస్తున్నారు. దీని వల్ల ఏడు చోట్ల మంచినీటి సరఫరా పైపులైన్లు పగిలాయి. అలాగే బిఎస్ఎన్ఎల్‌కు సంబంధించిన కేబుల్‌వైర్లు మూడు చోట్ల ధ్వంసమయ్యాయి. బిఎస్ఎన్ఎల్‌కు చెందిన ఆప్టికల్ ఫైబర్, కేబుల్ ధ్వంసం కావడంతో నెట్, బయోమెట్రిక్ సేవలు ఆగిపోయాయి

500 మందికి కంటి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడులో డిసిసిబి చైర్మన్ వరుపుల రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 500 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన గౌతమి నేత్రాలయం వారి ఆధ్వర్యంలో 500 మందికి కంటిపరీక్షలు, 20 మందికి కంటిలో శుక్లాన్ని గుర్తించి వారిని కంటి శస్త్ర చికిత్స కొరకు రాజమండ్రికి తరలించారు. అలాగే సుమారు 300 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణి వారం రోజుల్లో ఇస్తామని వైద్యులు తెలిపారు. అలాగే శిబిరాన్ని డిసిసిబి చైర్మన్ వరుపుల రాజా సందర్శించి కంటికి సంబంధించిన రోగులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వైద్యులు చికిత్సలు అందించాలని వైద్యులను కోరారు. అలాగే వైద్యశిబిరంలో కంటికి సంబంధించిన విషయంలో రోగులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమేష్, తోటకూర బాబ్జి, నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

మహాపాదయాత్ర విజయవంతానికి కృషి

ప్రజాశక్తి - గండేపల్లి

2019 లోపు పోలవరం ఇందిరా సాగర్ ప్రాజెక్టును పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జనవరి 7 నుంచి 10 వరకూ జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్‌పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి మరోతి శివగణేష్ అన్నారు. మంగళవారం జెడ్.రాగంపేటలో జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కా సత్తిబాబు గృహం వద్ద ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టును విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా పొందుపర్చారన్నారు. కానీ బిజెపి, టిడిపి ప్రభుత్వాలు దీన్ని విస్మరించాయన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కాంగ్రెస్ నడుం బిగించిందన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 7న ధవళేశ్వరం నుంచి మహాపాదయాత్రను నిర్వహిస్తుందన్నారు. దీన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.శ్రీవత్సవాయిబాబు, అడబాల కుందరాజు, భాస్కర్, ఎవి.సుధాకర్, డాక్టర్ నక్కా సత్తిబాబు, నకిరెడ్డి ప్రసాద్, సత్యనారాయణమూర్తి, నేదూరి భాస్కరావు పాల్గొన్నారు.



యూనియన్ నూతన కార్యవర్గం ఇదే...

సాయిగణేష్ ఆటోయూనియన్ కార్యవర్గం ఎన్నిక


ప్రజాశక్తి-జగ్గంపేట

స్థానిక కాకినాడరోడ్‌లోని సాయిగణేష్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నికైంది. యూనియన్ స్థాపించి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సభ్యులను ఘనంగా సత్కరించారు. స్థానిక రావులమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా కాటే జయ, ఉపాధ్యక్షులుగా జుత్తుక చిన్న, పోకల వెంకట్రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని చెప్పారు.

ఎన్ఎంసి బిల్లును నిరసిస్తూ ఆసుపత్రులు బంద్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు వైద్యాన్ని ధారదత్తం చేయడానికి రూపొందించిన ఎన్ఎంసి బిల్లును నిరసిస్తూ ఏలేశ్వరంలో ప్రయివేట్ ఆసుపత్రుల్లో వైద్యులు మంగళవారం బంద్ నిర్వహించారు. బంద్ సందర్భంగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ పివి.సత్యనారాయణ మాట్లాడారు. కార్పొరేట్ ఆసుపత్రులకు వైద్యాన్ని ధారదత్తం చేసి పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారుతుందన్నారు. అలాగే ఈ బిల్లులో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వైద్యుల సైతం కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందిస్తారన్నారు. దీని వల్ల నాణ్యత లేని వైద్యంతో ప్రజలు ఇక్కట్లకు గురి కావాల్సివస్తుందన్నారు. ఈ బిల్లు వల్ల చిన్న ఆసుపత్రులు మూతపడే అవకాశవుంఉందన్నారు. వైద్యపరికరాలపై పన్నులు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే పంచాయతీ, పర్యావరణ, తదితర పనులు 3 సంవత్సరాల కోశారి రూ.4 నుంచి రూ.5 లక్షలు కట్టాల్సివస్తుందని ఇది మరింతపెరిగే అవకాశముందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మాధురిదేవి, సకిరెడ్డి విజయబాబు, గోపు శ్రీనివాస్, షణ్ముఖరామ్, వి.రజనీకాంత్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



బంద్ నేపథ్యంలో అమ్మ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన నోటీసు

జన్మభూమిలో సమస్యల వెల్లువ

ప్రజాశక్తి – రాజవొమ్మంగి

మండలంలోని సరభవరం, కొండపల్లి గ్రామాల్లో మంగళవారం జరిగిన ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తాయి సరభవరం, కొండపల్లి గ్రామాల్లో సర్పంచులు లోత లక్ష్మణరావు, విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో గిరిజనులు పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి వాల్మీకులకు కుల ధ్రువీకరణ పత్రాలు లేక చదువులు మధ్యలో ఆగిపోతున్నాయని, గృహాలకు రుణాలు మంజూరు కావడంలేదని వాల్మీకిలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. సరభవరం, దాకరాయి, అప్పరపాలెం గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలని గిరిజన గ్రామాల్లో కిరోసిన్ పునరుద్ధరించాలని, పిటిజిలకు 35 కేజీలు బియ్యం, ఫించన్‌లు మంజూరు చేయాలని, ఎన్‌టిఆర్ గృహాలకు బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వంతల రాజేశ్వరి ఐటిడిఎ పిఒ దినేష్‌కుమార్, సబ్ కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ జన్మభూమి గ్రామ సభల్లో వచ్చిన సమస్యలను సిఎం దృష్టికి తీసుకు వెళతామని చెప్పారు. గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిఎం డెస్క్‌లో ఉంటాయని అన్నారు. జన్మభూమి నోడల్ అధికారి ద్వారా గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు అన్ని పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.నూకరత్నం, జెడ్‌పిటిసి సభ్యులు కె.బుజ్జిచిన్నాలమ్మ, వైస్ ఎంపిపి డి.శివాజీరాజు, ఎంపిటిసి సభ్యులు డి.సుందరలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, ఎంపిడిఒ కెఆర్.విజయ, మండల ప్రత్యేక అధికారి డేవిడ్ పాల్, తహశీల్దార్ జె.శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ ఎస్.రవికుమార్, ఎపిడబ్ల్యుఒ ఎ.వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సమస్యలపై నిలదీత

గంగవరం : గత జన్మభూమిలో ఏ సమస్యలు పరిష్కారించారో చెప్పాలని, తాగునీరు, సిసి రోడ్లు, గృహ నిర్మాణాలపై నెల్లిపూడి ప్రజలు జన్మభూమి గ్రామసభలో అధికారులను, ప్రజా ప్రతినిధులను నిలదీశారు. సర్పంచ్ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ప్రత్యేకాధికారి నాయుడు, ఎంపిపి ప్రభ, జెడ్‌పిటిసి సభ్యులు సూర్యకాంతం, ఎంపిడిఒ సుభాషిణి, తహశీల్దార్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. వైసిపి, అధికార పార్టీ నాయకులు, ప్రజలు, మహిళలు వారి సమస్యలపై ప్రశ్నించారు. తాగునీటి సమస్య పట్టించుకోవడం లేదన్నారు. ఎస్‌సి, బిసిల గృహ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేకాధికారి నాయుడు, ఎంపిపి తీగల ప్రభ అర్జీలను స్వీకరించారు.



రాజవొమ్మంగిలో అర్జీలు స్వీకరిస్తున్న పిఒ దినేష్‌కుమార్

అనారోగ్యంతో పసికందు మృతి

ప్రజాశక్తి – ఎటపాక

అనారోగ్యంతో రెండు నెలల గిరిజన పసికందు మృతి చెందిన ఘటన మంగళవారం మండల పరిధిలోని కన్నాపురంలో చోటు చేసుకుంది. బంధువుల తెలిపిన వివరాల ప్రకారం.. వినాయకపురం గ్రామానికి చెందిన మడకం సరితకు జన్మించిన శిశువు వారం రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ క్రమంలో శిశువుకు దగ్గరలో ఉన్న ఆర్‌ఎంపి వద్ద సోమవారం చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం మంగళవారం ప్రయివేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందింది.

గిరిజన మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి – మారేడుమిల్లి

నెగడి మంట అంటుకుని గిరిజన మహిళ తీవ్ర గాయాలపాలైన ఘటన మారేడుమిల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉత్తలూరు గ్రామంలో గొర్లె రత్నకుమారి ఆశావర్కర్‌గా పని చేస్తుంది. సోమవారం రాత్రి చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇంటి వద్ద నెగడి మంటను ఏర్పాటు చేసుకుని నిద్రించింది. ఈ క్రమంలో మంటలు చెలరేగి ఆమెకు అంటుకున్నాయి. ఇది గమనించికు కుటుం బసభ్యులు మంటలను అదుపుచేసి రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

విద్యార్థులకు సకాలంలో అందని గుడ్లు

ప్రజాశక్తి – సీతానగరం

పాఠశాలలకు కోడిగుడ్లు సకాలంలో అందడం లేదు. దీంతో ఎప్పుడు వస్తే అప్పుడు వారానికి మూడు చొప్పున వేయాల్సినవి నిర్దేశిత రోజుల్లో కాకుండా ఏదో ఒకరోజున వేసేస్తున్నారు. పాఠశాల నిర్వహణకు ఏడాదికి వచ్చే రూ.10వేల గ్రాంటు కరెంట్ బిల్లులకే సరిపోతుందని వంగలపూడి హెచ్‌ఎం ఎన్.సాయికుమార్ తెలిపారు. పైగా గ్యాస్ కనెక్షన్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. దీంతో తామే పెట్టుబడి పెట్టి ఒక్కొక్కదానికి రూ.2,700 ఖర్చు పెట్టామన్నారు. ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలకు అక్టోబర్, నవంబర్ జీతాలు లేవు. ఈ పండుగల సందర్భంగా హాజరు శాతం పడిపోయిందని, 81 రోల్ కాగా, 62 మంది హాజరయ్యారు.

నేడు ముంపు మండలాల్లో చినరాజప్ప పర్యటన

ప్రజాశక్తి – చింతూరు

విలీన ముంపు మండలాలైన చింతూరు, కూనవరం, ఎటపాక మండలాల్లో హోంమంత్రి, ఉపముఖ్యమంత్రి, ప్రకృతి వైపరీత్య మేనేజ్‌మెంట్ శాఖామాత్యులు ఎన్.చినరాజప్ప బుధవారం పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత చింతూరులో ఉదయం 9:45 గంటలకు చేరుకుని ఐటిడిఎ కార్యాలయానికి చేరుకుంటారు. అనంతరం ఆర్‌టిఒ కార్యాలయం ప్రారంభిస్తారు. ఐటిడిఎ కార్యాలయ ఆవరణలో అదనపు కార్యాలయాన్ని పరిలీలిస్తారు. 9:55 గంటలకు చింతూరు నుంచి బయలుదేరి 10:40 గంటలకు నెల్లిపాక చేరుకుని ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. 11 గంటలకు మరుగుదొడ్ల నిర్మాణం పరిశీలిస్తారు. నెల్లిపాక ఎంపిపి ఇఎల్ పాఠశాలలో రంగోలీ కార్యక్రమంలో పాల్గొంటారు. జన్మభూమి ప్రదర్శన శాలను తిలకిస్తారు. అనంతరం నెల్లిపాక నుంచి 11:10 గంటలకు బయలుదేరి 1 గంటకు కూనవరం మండలం కోతుల గుట్ట చేరుకుని భోజనం చేశారు. అనంతరం కాకినాడ తిరుగు ప్రయాణం చేస్తారని ఎటపాక సబ్‌కలెక్టర్ తెలిపారు.

ఎటపాక : నిమ్మకాయల చినరాజప్ప ఎటపాక డివిజన్‌లో పర్యటించనున్న సందర్భంగా చింతూరు పిఒ, ఎటపాక సబ్ కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ మండలంలోని నెల్లిపాకలో ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనున్న నేపథ్యంలో సభ జరగనున్న ప్రాంతాన్ని పర్యవేక్షించారు. చుట్టుపక్కలా అపరిశుభ్రంగా ఉన్న ఆవరణను వెంటనే శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. పర్యవేక్షణ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు వీక్షించాలని సిఐ రవికుమార్‌కు సూచించారు.

నవరత్నాలకు ప్రజాదరణ : వైసిపి

ప్రజాశక్తి – ఎటపాక

వైసిపి రూపొందించిన నవరత్నాలు ప్రజాదరణ పొందుతున్నాయని వైసిపి సీనియర్ నాయకులు దొంతు మంగేశ్వరావు అన్నారు. వైసిపి జిల్లా కార్యదర్శి కొవ్వూరి రాంబాబు అధ్యక్షతన మండలంలోని గొల్లగట్ట గ్రామంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వైసిపి అధినేత జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు విశేషాదరన లభిస్తుందన్నారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు సైనికులుగా పనిచేసి పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి – రాజవొమ్మంగి

వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన వ్యాధులకు దూరంగా ఉండొచ్చని జువాలజీ అధ్యాపకులు బి.శ్రీకృష్ణ అన్నారు. స్థానిక జిజె కాలేజీలో ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీలో సీజనల్‌గా వచ్చే వ్యాధులు, వాటి నివారణ గురించి వివరించారు. మన్యంలో మలేరియా బారీన పడకుండా విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ, అధ్యాపకులు అప్పన్నబాబు, ఎన్‌ఎస్‌ఎస్‌డిఒ బిఎస్‌ఎస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు అందజేత

ప్రజాశక్తి – సీతానగరం

వంగలపూడిలోని ఎపిపి ప్రధాన పాఠశాల అభివృద్ధికి స్థానికులతో పాటు వారి బంధువుల నుంచి విరాళాలు అందుతున్నాయి. ఇప్పటికే పాఠశాల వరండాకు పెన్సింగ్‌ను మద్దిపోటి రామచంద్రరావు జ్ఞాపకార్థం శివకుమార్ ఏర్పాటుచేశారు. ఇప్పుడు అమరవరానికి చెందిన తోటకూర లక్ష్మీకాంతం జ్ఞాపకార్థం వెంకటరమణ రూ.5వేలు విలువ గల 26 కుర్చీలను బహూకరించినట్లు హెచ్‌ఎం ఎన్.సాయిబాబా తెలిపారు.

విశ్వేశ్వర దేవస్థానం నిర్మాణానికి ఆకుల వీర్రాజు విరాళం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

స్థానిక టి.నగర్‌లో వేంచేసియున్న శ్రీబాలత్రిపురసుందరి అన్నపూర్ణ సమేత శ్రీవిశ్వేశ్వరస్వామివారి దేవస్థానం పున్ణనిర్మాణం సందర్భంగా వైసిపి నగర పార్టీ, శ్రీ గంగాధరఫ్రూట్స్ కంపెనీ అధినేత ఆకుల వీర్రాజు, నాగమణి దంపతులు రూ.51,116 విరాళంగా అందించారు. ఆలయ ధర్మకర్తల చైర్మన్ మండవల్లి శివకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాయి అప్పన్నబాబు, అర్చకులు మౌళి, ఆచారి పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి – మారేడుమిల్లి

మండల కేంద్రమైన మారేడుమిల్లిలో పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న బస్టాండ్ 15 ఏళ్లుగా పోలీస్ భద్రత చర్య రీత్యా మూతపడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ప్రజాశక్తి దిన పత్రికలో నిరుపయోగకంగా ఆర్‌టిసి బస్టాండ్, బస్టాండ్ మూతతో అవస్థలు అనే శీర్షికన కథనాలు వెలువడడంతో గోకవరం ఆర్‌టిసి డిఎం, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. బస్టాండ్‌ను నిర్మించేందుకు స్థలం పరిశీలించాలన్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన మారేడుమిల్లిలో ఆర్‌టిసి డిఎం అధికారులతో, ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపారు. ప్రజాప్రతినిధులు మారేడుమిల్లి వెళ్లే రహదారిలో ఆర్‌ఆండ్‌బి శాఖకు చెందిన రెండు స్థలాలను పరిశీలించి ఈ ప్రాంతాల్లో ఎక్కడైనా బస్టాండ్ నిర్మాణం చేపడితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. త్వరితగతిన స్థలాన్ని తమకు అప్పగిస్తే వెంటనే బస్టాండ్ నిర్మాణం చేపడతామని డిఎం తెలిపారు. ఇందుకు తగిన ప్రతిపాదనలు చేస్తామని స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు వెల్లడించారు. అనంతరం మారేడుమిల్లి గ్రామానికి గతంలో ప్రతిరోజు ఆఖరి బస్ సర్వీస్ ఉండేదని దానిని ప్రస్తుతం నడపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తిరిగి ఆ సర్వీస్‌ను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్న వినతి పత్రాన్ని ఆర్‌టిసి అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి డిఎం వైఎస్ఎన్.మూర్తి, జెడ్‌పిటిసి సభ్యులు సత్తిసత్యనారాయణమూర్తి, ఎంపిపి కుండ్ల సీతమహాలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు గొర్లె అనిల్‌ప్రసాద్, టిడిపి మండలాధ్యక్షుడు కాసగాన సూరిబాబు, దేశెట్టి అప్పాజి, ఎంపిడిఒ కె.సూర్యనారాయణ, తహశీల్దార్, గుర్తేడు ఎస్ఐ నాగరాజు, ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు పాల్గొన్నారు.



ఆర్‌టిసి డిఎంకు వినతిపత్రాన్ని అందిస్తున్న ప్రజాప్రతినిధులు

ఘనంగా సాయిబాబా మందిరం వార్షికోత్సవం

ప్రజాశక్తి – మోతుగూడెం

మోతుగూడెంలోని శ్రీ సద్గురు ప్రసన్న సాయిబాబా మందిరం ఐదో వార్షికోత్సవం వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. నిరుపేద భక్తులకు, గిరిజనులకు సాయి సేవ ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం పలు సేవ కార్యక్రమాలతోపాటు నిరుపేదలను ఆదుకుంటూ వివిధ సామగ్రిని కూడా అందిస్తుంటారు. ఐదో వార్షికోత్సవం సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుంచి సాయినాథునికి పాలాభిషేకం చేసి పట్టు వస్త్రాలతో సాయినాథుని ప్రత్యేక ఆలంకరణగా తీర్చిదిద్దారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు వానపల్లి సూరిబాబు, ఆకుల రాజు దంపతుల సాయంతో సామాజిక అన్నదానం నిర్వహించారు. అనంతరం సాయిబాబా మందిరం వద్ద మహిళలు, చిన్నారులు, ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాయంత్రం గ్రామ పుర వీధుల్లో సాయినాథుని పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న రవికుమార్

సాహిత్యంతో సమాజమార్పు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సమాజమార్పునకు సాహిత్యం ఒక ఆయుధంలో ఉపయోగపడుతుందని, దీన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించాలని జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెల్లా రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఇంద్రపాలెంలో కుడిపూడి సూర్యానారాయణ 15వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సిహెచ్.విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. సమాజాభివృద్ధి - సాహిత్యంపాత్రపై ఆయన మాట్లాడారు. బాల సాహిత్యమైన చెకుముకి నుంచి అభ్యుదయ సాహిత్యాలు, ప్రజాశక్తి పత్రికలోని సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసువెళ్లడంలో కుడిపూడి సూర్యానారాయణ చురుకైన పాత్ర పోషించారన్నారు. అమ్మ నవల, రష్యన్ సాహిత్యం వంటివి సమాజ మార్పునకు దోహదం చేశాయన్నారు. జీవించడానికి డబ్బు ఒక్కటే ప్రధానం కాదన్నారు. జీవించడానికి కావలసిన డబ్బు ఉండాలి తప్ప, డబ్బు కోసమే జీవించ కూడదన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి కెఎస్ శ్రీనివాస్, నాయకులు దువ్వా శేషబాబ్జి సిహెచ్ అజయ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ నాయకుడు రామేశ్వరరావు, మా ఊరు- మా బాధ్యత నిర్వాహకులు రామ్మోహరావు, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజలింగేశ్వరరావు అకాల మరణం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

స్థానిక సిటిఆర్ పనసచెట్టు సెంటర్లో నివాసముంటున్న ప్రజాశక్తి ఉద్యోగిని కెవి.పద్మ భర్త కొప్పులు రాజలింగేశ్వరరావు (39) మంగళవారం తెల్లవారుజామున అకాల మరణం చెందారు. ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ టిఎస్.ప్రకాష్, ఎడిషన్ ఇన్‌ఛార్జి పి.త్రిమూర్తులు, డెస్క్ ఇన్‌ఛార్జి సిహెచ్ త్రినాధ్, ఎడివిటి ఎడిషన్ ఇన్‌ఛార్జి డి.శ్రీనివాస్, సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి పావనమూర్తి, తదితర సిబ్బంది ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

నిరసనలు... నిలదీతలు

మంగళవారం జిల్లావ్యాప్తంగా ప్రారంభమైన జన్మభూమి గ్రామసభల్లో ప్రజలు అధికారులను, నేతలను నిలదీశారు. సమస్యలు పరిష్కరించాలని నినదించారు. కొన్నిచోట్ల సభలను అడ్డుకున్నారు.


రాజమహేంద్రవరంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఆదిరెడ్డి

ఎంఎల్‌సి ఆదిరెడ్డిని ముట్టడించిన మహిళలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం కార్పొరేషన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంగళవారం ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమాల్లో పాలకులు చంద్రన్న భజన పట్టారు. రాజమహేంద్రవరంలో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. గతంలో చేపట్టిన పనులను పదేపదే చెబుతూ ఊక దంపుడు ఉపన్యాసాలకే నేతలు ప్రాధాన్యత ఇచ్చారు. వైసిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షర్మిలా రెడ్డి వార్డులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు పాల్గొన్నారు. వాగ్దానాలు మాని గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ స్థానిక మహిళలు నిలదీశారు. గత జన్మభూమిలో అర్జీల తాలూకు రసీదులను తీసుకొచ్చి వాటిని సమాధానాలు చెప్పాలని ప్రశ్నించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను అర్ధాంతరంగా ముగించారు.నగరంలో మొదటి రోజు కేవలం ఐదు గంటల్లోనే 8 జన్మభూమి సభలను నిర్వహించడం విశేషం.


అధికారులను నిలదీస్తున్న సర్పంచ్ వీరబాబు

అధికారులను నిలదీసిన దళిత సర్పంచ్

కోటనందూరు : సమస్యలను పరిష్కరించని జన్మభూమి సభలు ఎందుకని భీమవరపు కోట గ్రామానికి చెందిన దళిత సర్పంచ్ జి.వీరబాబు అన్నారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి, వైర్లు కిందకు వేలాడుతున్నాయని గత జన్మభూమిలో ఫిర్యాదు చేశామన్నారు. కాని నేటికీ సమస్యను పరిష్కరించలేదన్నారు. అర్హులకు పింఛను తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రోడ్లు, శ్మశానం అభివృద్ధికి రూ. 10లక్షల నిధులను ప్రభుత్వం కేటాయించినా పనులుచేపట్టలేదని వాపోయారు. స్థానికంగా ఉన్న నాయకులు రాజకీయ వివక్ష చూపడంతో గ్రామంలో అభివృద్ధి జరగలేదన్నారు. 2.17 ఎకరాల పంచాయతీ స్థలాన్ని గ్రామానికి చెందిన వ్యక్తి కబ్జా చేశాడన్నారు. అంతేకాకుండా ఆదారి గుండా నడవనీయకుండా కంచె వేశారన్నారు. దీనిపై నెల రోజుల క్రితం ఫిర్యాదుచేసినా అధికారులెవ్వరూ పట్టించుకోలేదన్నారు. దీని వల్ల గ్రామానికి చెందిన 250 మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎస్‌ఆర్ పేట, బిళ్లనందూరు, ఇండుగపల్లి గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. కూలి రాకపోవడంతో ఉపాధి కూలీలు ఎపిఒను నిలదీశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గాడి రాజబాబు, జెడ్‌పిటిసి సభ్యులు లగుడి కుమారిశివ, ఎంపిటిసి సభ్యులు పెంటకోట భాస్కరసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొదటిరోజే బాహాబాహి

పిఠాపురం : జన్మభూమి ప్రారంభం రోజునే పిఠాపురంలో వివాదం చెలరేగింది. పట్టణంలోని 20వ వార్డు వెలంపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వర్మ హాజరయ్యారు. ఆయన మాట్లాడి వెళ్లిపోయిన అనంతరం సభలో గందరగోళం చోటు చేసుకుంది. ప్రభుత్వ, సంక్షేమ పథకాలు సక్రమంగా అందట్లేదని, జన్మభూమి కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు నిలదీశారు. ఆగ్రహానికి గురైన అధికారపార్టీ నాయకులు, కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. పోలీసుల ప్రవేశించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. 21,23,15 వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమం మొక్కుబడిగానే సాగింది. మండలంలోని విరవ, బి.ప్రత్తిపాడులో జరిగిన సభల్లో ఎంఎల్‌ఎ వర్మ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరణం చిన్నారావు, వైస్ చైర్మన్ పిల్లి చిన్న, ఎంపిపి విజయలత, వైస్ ఎంపిపి వెంకటరమణ, ఎంపిడిఒ సుబ్బారావు, కమిషనర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

సొమ్మసిల్లిన వృద్ధుడు

ఉప్పలగుప్తం : పింఛను కోసం జన్మభూమి గ్రామసభలకు హాజరైన వృద్ధుడు నిల్చోలేక సొమ్మసిల్లాడు. ఈ గటన మంగళవారం భీమనపల్లిలో జరిగిన జన్మభూమి గ్రామసభలో చోటు చేసుకుంది. భీమనపల్లి పంచాయతీ సింగరాయపాలేనికి చెందిన గుత్తుల అప్పారావు(70) ఎప్పటి నుంచో పింఛను కోసం దరఖాస్తులు పెట్టుకున్నాడు. వృద్ధాప్యంతో పాటు క్షయతో బాధపడుతున్నానని పింఛను అందించాలని అధికారులను వేడుకున్నాడు. అయినా స్పందించకపోవడంతో జన్మభూమి సభకు వచ్చాడు. అనారోగ్యంతో ఉన్న అప్పారావు గ్రామసభ సమీపంలో సృహతప్పి పడిపోయాడు. వెంటనే స్థానికులు అతన్ని నీడకు చేర్చారు. కాసేపటికి కోలుకున్న అప్పారావు మాట్లాడుతూ తనకు పింఛను మంజూరులో తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోయాడు. ఇప్పటికైనా అధికారులు కనికరించి పింఛను అందించాలని వేడుకున్నాడు.


చింతూరులో అధికారులను నిలదీస్తున్న గిరిజనులు

గిరిజనుల నిలదీత

చింతూరు : మండలంలోని చిడుమూరు, చదలవాడ గ్రామ పంచాయితీల్లో మంగళవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో గిరిజనులు అధికారులను నిలదీశారు. చిడుమూరులో జరిగిన జన్మభూమిలో అధికారులు గైర్హాజరవ్వడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌టిఆర్ ఇళ్లకు బిల్లు మంజూరు చేయాలంటే హౌసింగ్ ఎఇ లంచం అడుగుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రేషన్‌లో కిరోసిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హౌసింగ్ ఎఇ గైర్హాజరవ్వడంతో ఆయనపై చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ తెలిపారు. పోలవరం సాకుతో బోర్లు వేయకుండా అడ్డుపడుతున్నారని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులు, లిఫ్టులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరత్నం, జిసిసి మేనేజర్ కృష్ణ, ఎంఇఒ రస్కిన్, వెలుగు ఎపిఒ భాస్కర్, ఎఒ సంజీవరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రపురంలో సభను అడ్డుకుంటున్న గ్రామస్తులు

సభ అడ్డగింత

రామచంద్రపురం : ఓదూరులో ఎంపిడిఒ పివివి సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన జన్మభూమి గ్రామసభను గ్రామస్తులు అడ్డుకున్నారు. రొయ్యల చెరువు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు వింజుమళ్ల శ్రీనివాస్, రొక్కల చంద్రశేఖర్, తాతపూడి బలభద్రరాజు, ఎర్ర మల్లేశ్వరవు, శివశంకర్ ఆధ్వర్యంలో అడ్డగించారు. అక్రమ రొయ్యల చెరువులపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని వారు ప్రశ్నించారు.

ఎన్ఎంసి బిల్లుపై ఆగ్రహం

ఎన్ఎంసి బిల్లుకు వ్యతిరేకంగా జిల్లాల వైద్యులు, జూనియర్ డాక్టర్లు, ప్రయివేటు ఆసుపత్రుల వైద్యులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో ర్యాలీ, సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏలేశ్వరంలో ప్రయివేటు ఆసుపత్రులు బంద్ నిర్వహించాయి.

ప్రజాశక్తి- కాకినాడ

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ జూనియర్ వైద్యులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఆల్ ఇండియా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు వారు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ల నాయకులు మాట్లాడారు. ఎన్ఎంసి బిల్లు వల్ల వైద్య విద్యకు, ప్రజారోగ్యానికి నష్టం కలుగుతుందన్నారు. కమిషన్‌లో సభ్యులుగా వైద్య విద్యపై కనీస అవగాహన లేని రాజకీయ నేతలు, ఇతరులు మెజారిటీ సభ్యులుగా ఉన్నారని విమర్శించారు. ప్రయివేటు వైద్య కళాశాలల్లో ఫీజు నిర్ణయాధికారం ఆయా యాజమాన్యాల చేతుల్లో ఉండే విధంగా కొత్త బిల్లును ప్రవేశపెడుతున్నారన్నారు. దీనివల్ల వైద్యవిద్య సామాన్యులకు కలగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లోపతిపై పూర్తి స్థాయి అవగాహన లేని వైద్యులను ఆయుష్‌లో నియమించడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. ఇప్పటికే వివిధ రకాల 36కు పైగా పరీక్షల్లో ఉత్తీర్ణులై బయటకొస్తున్న ఎంబిబిఎస్ వైద్యులకు ఎటువంటి ప్రయోజనం లేని ఎగ్జిట్ ఎగ్జామ్ పెట్టడం అర్ధరహితమన్నారు. తక్షణం బిల్లును ఉపసంహరించుకోవాలని, లేకుంటే భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

రాజమహేంద్రవరం : కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసి) నిరసిస్తూ నగరంలోని వైద్యులు మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. ప్రకాశం నగర్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ప్రదర్శన జరిగింది. అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి వైద్యులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. వీరికి సిటీ ఎంఎల్ఎ డాక్టర్ ఆకుల సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కమిషన్ వల్ల వైద్యులకు ఎదురయ్యే ఇబ్బందులను మోడీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం డాక్టర్ రామారెడ్డి మాట్లాడారు. వైద్యరంగాన్ని పర్యవేక్షించడానికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉందన్నారు. ఇందులో కొంత అవినీతి జరుగుతోందన్న సాకుతో, వైద్యులను ఇరకాటంలో పెట్టేవిధంగా ఎన్ఎంసిని తీసుకురావాలని చూడటం దారుణమన్నారు. ఇంటికి చెద పడితే దాన్ని తొలగించకుండా, ఏకంగా ఇంటినే తొలగించిన చందంగా ఈ వ్యవహారం ఉందన్నారు. ఎన్ఎంసి బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఐఎంఎ అధ్యక్ష కార్యదర్శులు, రామచంద్ర, గురుప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ నగర అధ్యక్షులు డాక్టర్ వేలూరి రామచంద్ర, కార్యదర్శి డాక్టర్ వైఎస్ గురుప్రసాద్, కోశాధికారి డాక్టర్ గంపా వీరభద్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో ర్యాలీలో పాల్గొన్న వివిధ ఆసుపత్రులకు చెందిన వైద్యులు